# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 3, మే 2024 | 16 పేజీలు




## మతతత్వ బీజేపీకి మంగళం పాడండి

- ఇండియా కూటమికి పట్టం కట్టండి
- దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు ఇవి ..
- నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోవాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



16లో...



# నేడే హోమ్ ఓటింగ్

- బృందాలను ఏర్పాటు చేసిన అధికారులు
- ఎన్నికల సిబ్బందికి కొనసాగుతున్న శిక్షణ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 13,254 మంది అధికారుల నియామకం
- పెంచిన పోలింగ్ సమయం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వర్తింపు

వివరాలు 2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండి ఓటు వేసే కార్యక్రమం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేడు ప్రారంభం కానుంది. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఈ నెల 3,4న రెండు రోజులపాటు ఇంటి నుంచి ఓటు వేసేలా అధికారులు ఏర్పాట్లు, సిద్ధం చేశారు. ఇందుకుగాను ప్రత్యేక టీములను నియమించారు. పోలీస్ ఎస్కార్ట్‌తో వచ్చి వారి ఇళ్లకు వెళ్లి ఓట్లు వేయించనున్నారు. ఎవరైనా పలు కారణాలతో హోమ్ ఓటింగ్ వినియోగించుకోకపోతే తిరిగి ఈ నెల 8న ఇంటికి వచ్చి అధికారులు హోమ్ క్షటింగ్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక
# నోటిఫికేషన్ జారీ

- మొదటిరోజు మూడు నామినేషన్లు దాఖలు
- ఈ నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఈ నెల 27న పోలింగ్

**ప్రభాతవార్త సూర్యాపేట:** వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ అధికారులు జారీ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లను స్వీకరించారు. మొదటిరోజు గురువారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. బండారు నాగరాజు(ఇండిపెండెంట్), పాటి శ్రీకాంత్ రెడ్డి (ప్రజావాణి పార్టీ), జానయ్య నందిపాటి (తెలంగాణ సకల జనుల పార్టీ) నుండి నామినేషన్లు వేశారు. ఈ నెల 9 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.

2లో...




- పిల్లలని చేర్పిస్తేనే కొనసాగింపు, జీతం పెంపు అంటూ నిబంధనలు
- ఇంటింటికి తిరుగుతున్న బోధన, బోధనేతర సిబ్బంది
- ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాల తీరుతో మానసికక్షోభ

## ప్రైవేట్ టీచర్లపై
# అడ్మిషన్ల కత్తి

2 లో..

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మెడపై అడ్మిషన్స్ అనే కత్తి వేలాడుతుంది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు భారీగా చేయాలంటూ యాజమాన్యాలు తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తున్నాయి. అడ్మిషన్ల సంఖ్యను బట్టి వచ్చే విద్యా సంవత్స రంలో జీతాల చెల్లింపు, ఇంక్రిమెంట్లు, ఉద్యోగ భద్రత ఉంటాయని టీచర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. టార్గెట్ పెట్టి మానసిక శోభకు గురి చేస్తున్నారని టాచర్లు వాపోతున్నారు. నల్లగొండ, చండూరు, మిర్యాలగూడ, సూర్యాపేట జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలలో ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో కళాశాలలో అనేకమంది బోధన బోధనేతర సిబ్బంది పనిచేస్తుండగా దాదాపు అందరిదీ అదే పరిస్థితి.



## పామ్ ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న
# నయా దందా

**గుండాల ప్రభాతవార్త:** పామ్ లాండ్ ముసుగులో దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ పేరుతో నయా దందకు తెర లేపారు. నిషేధ ఆజ్ఞలు పేర్కొన్న బోర్డులను ధ్వంసం చేయడంతో పాటు ఏకంగా వెంచర్ల నిర్వహణ పేరుతో ఏర్పాటు చేసిన రియాల్టర్లు బోర్డు తిప్పేసిన సంఘటన ఆలస్యంగా గుండాల మండలం మరిపడగ గ్రామంలో వెలుగులోకివచ్చింది. ఈ గ్రామంలో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ అటు ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయానికి గండి కొట్టడంతో పాటు మరోవైపు ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు పామ్ ల్యాండ్ ముసుగులో వెంచర్లు నిర్వహిస్తున్న వ్యవహారాలపై ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం వెళ్ళింది.

2లో...



- అధికారులు ఏర్పాటు చేసిన నిషేధ ఆజ్ఞల బోర్డులు ధ్వంసం
- రిజిస్ట్రేషన్‌లో పేర్కొన్న హద్దులు గయాబ్
- బోర్డులు తిప్పేస్తున్న రియాల్టర్లు
- లబోదిబో మంటున్న ప్లాట్ల విక్రయేతలు
- పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై, మరొకరు ఫిర్యాదులు
- మరిపడగలో ఉద్రిక్తత వాతావరణం
- సంఘటన స్థలిని పరిశీలించిన పోలీసులు

# నేడు ప్రారంభం కానున్న ఇంటి నుంచి ఓటు

మొదటి పేజీ తరువాయి

హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను అధికారులు సిద్ధం చేసుకున్నారు. చేసుకున్న దరఖాస్తుల ప్రకారం విచారణ పూర్తి గావించారు. సూర్యాపేట జిల్లాలో 717 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 27 రూట్లు ఏర్పాటు చేసి 29 బృందాలను నియమించారు. ఆయా మార్గాలలో పోలీస్ ఎస్కార్ట్‌తో బృందాలు వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఓట్లు వేయించనున్నారు. ఇది ఇలా ఉండగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ అధికారులు, సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం ఈ నెల రెండు నుంచి 4వ తేదీ వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. పోలింగ్‌లో అనుసరించాల్సిన నియమ, నిబంధనలను శిక్షణలో వివరించి విధుల్లో పాల్గొనేలా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈ నెల మూడు నుంచి ఎనిమిది వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. రెండో విడత శిక్షణ ఇవ్వనున్న కేంద్రాల్లోనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. పోలీస్ సిబ్బంది ఆర్డీవో కార్యాలయ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. పోలింగ్ సిబ్బంది తమ కేటాయించిన తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉపయోగించుకోకపోతే ఆ తర్వాత ఆర్డీవో కార్యాలయాల్లోని కేంద్రాల్లో ఓటు వేసే అవకాశం కల్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3580 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 12 నియోజకవర్గాలలో 3523 పోలింగ్ కేంద్రాలు, నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో 47 సహాయ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అక్కడ అదనపు పోలీస్ బలగాలను మోహరింపచేసి పకడ్బందీగా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది విధుల్లో పాల్గొంటారు. పిఓ, ఏపీవో, ఇద్దరూ ఓపిఓలు పోలింగ్ కేంద్రాల్లో విధులను నిర్వహిస్తారు. ఈవీఎంలు, వివిప్యాట్‌లు పోలింగ్ కేంద్రాలకు చేర్చడంతో పాటు, పోలింగ్ ముగిసిన తర్వాత వాటిని స్ట్రాంగ్ రూముకు చేర్చే బాధ్యత పిఓ తీసుకుంటారు. వీరికి ఏపీవో, ఓపిఓలు సహకరిస్తారు. బాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలింగ్ నిర్వహణ గాను, 13,254 మంది పోలింగ్ అధికారులను విధులు నిర్వహించేలా నియమించారు. అంతేకాకుండా మరో నాలుగు వేలకు పైగా సిబ్బంది కూడా అందుబాటులో ఉండనున్నారు. కోదాడ నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో 1,184 మంది పోలింగ్ అధికారులను నియమించారు. సూర్యాపేటలో 271 పోలింగ్ కేంద్రాల్లో 1,084 మంది పోలింగ్ అధికారులు, తుంగతుర్తి నియోజకవర్గంలో 326 పోలింగ్ కేంద్రాల్లో 1,304 మంది అధికారులు, ఆలేరు నియోజకవర్గంలో 309 పోలింగ్ కేంద్రాల్లో 1,236 మంది అదికారులు, భువనగిరి నియోజకవర్గంలో 257 పోలింగ్ కేంద్రాల్లో 1,028 మంది అధికారులు, హుజుర్‌నగర్ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాల్లో 1,232 మంది అధికారులు, మునుగోడు నియోజకవర్గంలో 317 పోలింగ్ కేంద్రాల్లో 1,268 మంది అధికారులు, నకిరేకల్ నియోజకవర్గంలో 311 పోలింగ్ కేంద్రాల్లో 1,244 మంది అధికారులు, నల్లగొండ నియోజకవర్గంలో 288 పోలింగ్ కేంద్రాల్లో 1,152 మంది అధికారులు మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో 1,056 మంది అధికారులు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాల్లో 1,224 మంది అధికారులు, దేవరకొండ నియోజకవర్గంలో 327 పోలింగ్ కేంద్రాల్లో 1,308 మంది పోలింగ్ అధికారులు పనిచేయనున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు పోలింగ్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న పోలింగ్ నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల పరిధిలోని నియోజకవర్గాలకు వర్తింస్తుంది. రాష్ట్రంలోని 106 అసెంబ్లీ సెగ్మెంట్లో గంట పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల సంఘం నిర్ణయించింది. తీవ్ర ఎండలు దృశ్య ఎలక్షన్ కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. ఎండలు తీవ్రంగా ఉండడంతో పోలింగ్ శాతాన్ని పెంచేందుకుగాను పలు రాజకీయ పక్షాల నాయకులు పోలింగ్ సమయాన్ని పెంచాలని ఎన్నికల సంఘానికి లేఖలు రాయగా అధ్యయనం చేసిన మీదట కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. రాష్ట్రంలోని 12 లోక్‌సభ స్థానాల పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంఇ. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాలు కూడా పోలింగ్ సమయం పెంచిన పరిధిలోకి వస్తాయి. ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# పామ్ ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న నయా దందా










మొదటి పేజీ తరువాయి

2018 పంచాయతీరాజ్ చట్టంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ జారీ చేసిన మెమో నెంబర్ 2641/పిఎల్‌జి 111/2020 జూలై 9, 2021న జారీ చేసిన ఆదేశాలకు విరుద్ధంగా వెంచర్లు నిర్వహిస్తున్నారని సదరు వెంచర్లలో ఎటువంటి క్రయవిక్రయాలు జరపొద్దంటూ సంబంధిత మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏకంగా సదరు వెంచర్ ప్రదేశంలో నిషేధ ఆజ్ఞలు పేర్కొంటూ స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేశారు. అప్పుడున్న అధికారులు మారడంతో తిరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారులు నయా దందాకు తెరలేపడంమే కాకుండా నిషేధ ఆజ్ఞలు పేరిట అధికారులు ఏర్పాటు చేసిన బోర్లను ధ్వంసం చేయడంతో పాటు ఫామ్ అండ్ ముసుగులు ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వహణ బోర్డులను సైతం తిప్పేయడంతో సదర్ వెంచర్లలో భూములు కొనుగోలు చేసిన లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. వాస్తవంగా వెంచర్లు నిర్వహించే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం నుంచి అనుమతి పత్రాలు పొందిన పిదప ప్లాట్ల క్రయవిక్రయాలకు పచ్చ ఎండా ఉపాల్సి ఉంది. ఇలా అనుమతి పొందడానికి లక్షల రూపాయలు వెచ్చించాల్సి ఉండడంతో పాటు పదో వంతు భూమిని ఏ గ్రామంలోనైతే వెంచర్ నిర్వహిస్తున్నారో సదర గ్రామపంచాయతీకి భూమిని అప్పగించాల్సి ఉంది. వీటిని తప్పించుకోవడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు నయా దందాకు తెర లేపడమే కాకుండా ఫామ్ లాండ్స్ ముసుగలో కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను వ్యవసాయ యేతర భూములుగా మార్చుకొని తొలత గుంటలుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. తదుపరి సదరు భూమిని నాలా కన్వర్షన్ పొంది గజాలుగా మార్చుకొని దర్జాగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్లాట్లగా అమ్ముతూ అమాయక ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అంటగడుతున్న సంఘటన ఇటీవల మండలంలోని మరిపడగ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే వ్యాపారి ప్లాట్లను విక్రయించ సమయంలో చూపించిన హద్దులు, లేఅవుట్‌ల వివరాలు లేకుండా చెరుకు వేయడమే కాకుండా ఏకంగా రహదారులనే మార్చేసే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణ బలంగా ఉన్నాయి. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే కొంతమంది వ్యాపారస్తులు మేము గతంలో చూయించిన లేఔట్ హద్దులు చెరిపేయడం కాకుండా రహదారులను తొలగిస్తున్న వైనంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ సమాచారం తెలుసుకున్న ప్లాట్ల కొనుగోలు లబ్ధిదారులు తాము కొనుగోలు చేసిన ప్రదేశంలో గతంలో ఉన్న ఆనవాలు లేకుండా హద్దులను, రహదారులను చెరిపివేస్తున్న సంఘటన చూసి నెత్తి నోరు బాదుకుంటున్నారు. ఇదిలా ఉండగా మరిపడగ గ్రామంలో వెంచర్ నిర్వహించే వ్యాపారస్తులు రెండు వర్గాలుగా విడిపోయి మేము లబ్ధిదారులకు ప్లాట్లు అమ్మే సందర్భంలో ఉన్న రాదాలను ఎందుకు చెరిపేస్తున్నారని నిలదీస్తే ఇరువు వర్గాల మధ్య తీవ్రవాభివాదం చోటు చేసుకోవడం కాకుండా ఒక వర్గం రియల్ ఎస్టేట్ వ్యాపారాలు స్థానిక పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న స్థానిక పోలీసులు మంగళవారం సాయంత్రం హుటాహుటిన వెంచర్ నిర్వమించే ప్రదేశంలోకి వెళ్లి ప్రాథమిక విచారణ జరిపారు. ప్రశాంతంగా వాతావరణంలో ఉన్న మరిపగడ గ్రామంలో ఈ రియల్ ఎస్టేట్ పుణ్యం అంటూ రెండు వర్గాలుగా విడిపోయి శాంతిభద్రతకు విఘాతం తలెత్తే ప్రమాదం లేకపోలేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే రియల్ ఎస్టేటర్లు వెంచర్ నిర్వహణలో పేర్కొన్న హద్దులు కాకుండా తరచూ చెరిపే వేయడమే కాకుండా రహదారులను మూసివేస్తున్న వెంచర్ నిర్వాహకులపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఏమేరకు బాధితులకు ఎలా బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.


గ్రామ పంచాయతీ కార్యాలయము; మరిపడిగ
మం॥ గుండాల, జిల్లా: యాదాద్రి భువనగిరి.
నోటీసు
సంఖ్య: PS/35/2023, తేది:03/08/2023
మూచన: 1. పంచాయతీ రాజ్ చట్టం-2018
2. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మెమో సంఖ్య: 2461/plg.111/2020 తేది: 09/07/2021.
3. కమీషనర్ ... తేది:25/08/2020.
4. తేది:31/07/2023 నుండి 03/08/2023 వరకు ... కథనాలు.
-000-
... మరిపడిగ రెవెన్యూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 121, 122, 126& 127 మొదలగు సర్వే నెంబర్లలో ఫాం ల్యాండ్ పేరున ప్లాట్లు చేసి అమ్ముతున్నారని మాకు అందుబాటులో ఉన్న రికార్డ్స్ ప్రకారం ధృవీకరించుకోనైనది.
సూచన 1-3 లో పొందుపరిచిన నిబంధనలకు విరుద్ధంగా మీరు ఫాం ల్యాండ్ పేరున ప్లాట్లు అమ్ముతున్నారని ధృవీకరించుకోనైనది. కావున నిబంధనలకు విరుద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని సూచన (4) ద్వారా ఒక పత్రికలో వరుస కథనాలు వచ్చినవి.
కావున అట్టి అక్రమ ఫాం ల్యాండ్ కి సంబంధించి మొత్తం ఆధారాలు, డాక్యుమెంట్స్ ని ఈ క్రింద సంతకం చేసిన అధికారికి (3) రోజుల లోపు అందించగలరని ఆదేశించనైనది. లేనిచో అది అక్రమ ఫాంల్యాండ్ గా భావించి చర్యలు గైకొనబడును.
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, మరిపడిగ
G.P. Maripadiga
Md. Gundala, Dist. Yadadri Bhongir
To: -
1. శ్రీ చింతల మల్లేష్ గౌడ్ గారికి.
2. శ్రీ కపిల్ కుమార్ అగర్వాల్ గారికి.
Copy to:-
1. శ్రీయుత మండల పంచాయతీ అధికారి, గుండాల గారికి.
2. శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి, భువనగిరి గారికి.

# ప్రైవేట్ టీచర్లపై అడ్మీషన్ల కత్తి

మొదటి పేజీ తరువాయి

ఎండను సైతం లెక్కచేయకుండా ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ ఐదు నుండి పరి అడ్మిషన్లు చేయాలి. అదే కార్పొరేట్ స్కూల్ పనిచేసేవారు 30 నుండి 40 వరకు చేయాల్సిందే. దీంతో ఎండను సైతం లెక్క చేయకుండా టీచర్లు ఇంటింటికీ వెళుతూ మీ పిల్లలను మా స్కూల్లో చేర్పించంటి అంటూ తల్లిదండ్రులను బతిమిలాడుతున్నారు. గత వారంలో నల్లగొండ జిల్లాలోని నకిరేకల్‌లో విద్యార్థుల క్యాంపెయిన్ కోసం వెళ్ళిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు మృతి చెందిన విషయం విధితమే, ఇప్పుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ కూడా ఇస్తామని చెప్పారు. అడ్మిషన్ ఫామ్‌లో సంతకం చేసే వరకు పేరెంట్స్‌ను వదలడం లేదు. మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి నాణ్యమైన బోధన అందిస్తాం ఫలితాలు చూడండి అంటూ కరపత్రాలు చూపుతున్నారు. అంతటితో ఆగకుండా తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు తీసుకొని వారికి రోజుకు నాలుగు ఐదు సార్లు ఫోన్ చేస్తున్నారు. సెలవు రోజుల్లో వెళ్లాల్సిందే రోజు 10 నుండి 12 గంటల పని చేయాలని సెలవు రోజులైనా ఆదివారాలు, జాతీయ సెలవులు కూడా స్కూలకు వెళ్లాల్సిందే అంటూ రాకుంటే జీతం కట్ చేస్తామంటూ సిబ్బందిని బెదిరిస్తున్నారు. కార్పొరేట్ సిబ్బందికి ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలలో విద్యాసంస్థలు అడ్మిషన్ పేరుతో టీచర్లులను మానసికంగా వేధిస్తున్నారు. చాలా విద్యాసంస్థలలో జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదు. కరోనా కారణంగా రెండేళ్ళగా పాఠశాలలు, కళాశాలలు మూతపడడంతో చాలామంది వివిధ పనులు చేసుకుంటున్నారు. ఉన్న టీచర్లు ఆధ్యాపకులకు అడ్మిషన్లు తప్పనిసరి కావడంతో ఇబ్బందులు పడడం తప్పడం లేదు. కుటుంబ పోషణ కష్టంగా ఉన్న ఉపాధ్యాయులు మేనేజ్మెంట్ పెట్టిన ఆంక్షలుకి తల యోగి నిత్యం ఒత్తిడికి గురవుతున్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం సెలవు దినాలను కూడా ఇవ్వడం లేదు. అధికారులకు తెలిసిన ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

## హత్యనా? లేక ఆత్మహత్యనా?

**గుర్రంపోడ్,మే 02, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండలం పరిధిలో గల శాఖాజీపురం గ్రామంలో గురువారం మధ్యాహ్నం సమయంలో ఉడతల గోపి అనే యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. ఆ యువకుడిది నేరేడుగొమ్ము గ్రామం చిన్న వయసులో తల్లిని కోల్పోవడం వల్ల తన అమ్మమ్మ తాత గిరి నారమ్మ, ముత్యాలు గ్రామం అయినటువంటి శాఖాజిపురంకు చిన్న వయసులో వచ్చి ఇక్కడనే స్థిరపడ్డాడు. గౌడ కులస్థుడు కాబట్టి తన వృత్తిని కళ్ళు గీత గీసి జీవనం కొనసాగిస్తున్నాడు. గోపికి గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. తన భార్య చదువుపై ఆసక్తి చూపడంతో ఆమెని నల్లగొండ హాస్టల్లో ఉంచి కాంపిటీషన్ ఎగ్జామ్స్ ప్రిపేర్ చేయిస్తున్నాడు. కానీ గురువారం అనుమానస్పద స్థితిలో మృతి చెందినాడు.



ఈవిషయం తెలుసుకున్న మండల పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. ఆ శవానికి అక్కడక్కడ గాయాలు ఉన్నట్లు గోపి వాళ్ళ అమ్మమ్మ తాత పోలీస్ అధికారులకు తెలియపరిచారు. అక్కడనుండి మృతి దేహాన్ని దేవరకొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు పోస్టుమార్టం కొరకు పంపినారు. పోస్టుమార్టం అనంతరం ఇది హత్యనా లేక ఆత్మహత్యనా అనేది నిర్ధారణ అవుతుందని అధికారులు తెలియపరిచారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో మహిళ మృతి

*చిట్యాల, మే 2, ప్రభాతవార్త:*



తీవ్రమైన ఎండలకు వడదెబ్బ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన చిట్యాలలో చోటుచేసుకుంది. పట్టణంలోని భువనగిరి రోడ్‌లో గల గోగికార్ యాదమ్మ మృతి చెందారు. బిజెపి నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాన శ్రీనివాస్, భానుక ఉదయ సేన, కూరెళ్ల శ్రీను, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్ గౌడ్, పాల రవి వర్మ, కుక్కల నాగరాజు, పరామర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్ట బొందయ్య, కోనేటి ఎల్లయ్య, జగనీ బిక్షం రెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బిజెపి గెలుపుతోనే దేశ రక్షణ : రామనగోని

*చౌటుప్పల్, మే 2 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపుతోనే దేశ రక్షణ సాధ్యమౌతుందని, బిజెపి బలపర్చిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం పాటు పడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకరయ్య పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలోని 43,45 బూత్ కమిటీల ఆధ్వర్యంలో నర్సయ్యగౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కో-ఆర్డినేటర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ మోడీ మూడో సారి ప్రధాని అయ్యేలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఆలె చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, గోశిక పురుషోత్తం,



ఎల్లె మహేశ్వర్‌రెడ్డి, కడారి అయిలయ్య, వనం ధనుంజయ్య, నల్ల శివప్రసాద్, పాలెం అశోక్, మొగిలయ్య, రాజపేట అశోక్, సురేష్ తదితరులున్నారు.

## నాలుగు ఇళ్లల్లో చోరీలు

**-మూడుతులాల బంగారం, 40 తులాల వెండి, 30 వేలు నగదు చోరీ**

**-భయాందోళనకు గురవుతున్న బ్రాహ్మణపల్లి ప్రజానీకం**





**గుండాల ప్రభాతవార్త:** గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించి నాలుగురు ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ సంఘటన బుధవారం రాత్రి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారం ఊట్ల వీరేశం అనే రైతు రోజువారి కార్యక్రమంలో భాగంగా భోజనం చేసిన అనంతరం ఇంటికి తాళం వేసి పెద్దపైన నిద్ర కోసం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. గుర్తు తెలియని దొంగలు వీరేశం ఇంటితాళాలు పగలగొట్టి ఇంట్లోని బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న మూడు తులాల బంగారం, 20న తులాల పట్ట గొలుసులు, రూ.20వేల నగదు దోచుకుపోయారు. ఇదే గ్రామంలోని మారోజు సత్తయ్య ఇంట్లో 20 తులాల వెండి, 2 వేలు నగదు, తవిటి సోమక్క ఇంట్లో 6 వేల నగదు, గవ్వల చెంద్రమ్మ ఇంట్లో 2 వేల నగదు చొప్పున గుర్తు తెలియని దొంగలు తాళాలు పగలగొట్టి దోచుకుపోయారు. ఒకే గ్రామంలో ఒకేరోజు నాలుగు ఇళ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలు పాల్పడడంతో గ్రామ ప్రజానీకం తీవ్ర భయాందోళన గురవుతున్నారు. దొంగతనం సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన గ్రామంలో చేరుకొని విచారణ ప్రారంభించారు.

# ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

*హాలియా, ప్రభాతవార్త, మే 2:*



బోర్లు ఎండిపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న హాలియా మున్సిపాలిటీలోని పలు కాలనీ ప్రజలకు సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ బుధవారం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భూమిలో నీటి శాతం తక్కువ కావడంతో బోర్లు ఎండిపోయి, తాగడానికి నీరు లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పట్టణ ప్రజలకు ఈవేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, నీటి కొరతతో ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హోమ్ ఓటింగ్ ప్రారంభం

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

ఓటింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు వేయలేని వృద్ధులకు ఎలక్షన్ కమిషన్ హోం ఓటింగ్ విధానిన్న ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ఎన్నికలు ఈ నెల 13న జరగనున్న నేపథ్యంలో శుక్రవారం, శనివారంలలో హోం ఓటింగ్ నిర్వహించబడుతుందని ఆర్డీవో సూర్యనారాయణ గురువారం తెలిపారు. సంబంధిత బీఎల్‌వోలు హోమ్ ఓటింగ్ వినియోగించుకునే వారికి స్వయంగా సమాచారం ఇచ్చి పోటీలో పాల్గొనేలా చేయాలని ఆయన ఆదేశించారు.



# పురుగుల మందు వ్యక్తి ఆత్మహత్య

*అనంతగిరి ప్రభాతవార్త:*




పురుగుల మందు త్రాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతగిరి మండలంలో చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన చింతకాయల వీరయ్య(28) గత కొద్దిరోజుల నుండి ఏ పనికి వెళ్ళాక త్రాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతున్నాడు, ఇట్టి క్రమంలోనే తన జల్సాలకు డబ్బుల లేక పోవడము, ఇంట్లో వారు కూడా డబ్బులు ఇవ్వకపోవడంతో తన జీవితంపై విరక్తి చెంది ఏప్రిల్ 27వ తేదీన సాయంత్రం 6 గంటల సమంలో తమ్మరబండపాలెం చెరువు వద్ద పురుగుల మందు త్రాగగా అట్టి విషయం తన తల్లి అయిన చింతకాయల మహాలక్ష్మమ్మకు తెలవగా కోదాడ ఆసుపత్రికి తదనంతరం సూరాపేట ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 8:30 గంటలకు చనిపోయాడని మృతుని తల్లి మహాలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు అనంతగిరి ఎస్ఐ ఎం.నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్లెబోయిన లింగయ్యకు జడ్పీటిసిల నివాళులు

*కట్టంగూర్, మే 2,ప్రభాతవార్త*

ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన అంబటివాగునకు చెందిన మల్లెబోయిన లింగయ్య చిత్రపటానికి కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్,మునుగోడు జడ్పీటిసి నారబోయిన స్వరూపారాణిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, నాయకులు కట్టా జానకిరెడ్డి, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, మునుగోటి ఉత్తరయ్య, అబ్బగోని యాదగిరి, మల్లెబోయిన గోపి, యర్కల శ్రీను, పెందోట నగేష్, మల్లెబోయిన లింగయ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# వలిగొండలో నగదు పట్టివేత

*వలిగొండ ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన కొమ్మిడి వెంకట్ రెడ్డి తన బైక్ ఏపీ 24 ఏఎఫ్ 5929పై వెలుతుండగా తనిఖీ నిమిత్తం తనిఖీ చేయగా అతని వద్ద రూ.1,66,000 నగదు ఉన్నందున పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేనందున నగదును డీటీఒలో జమ చేయడం జరిగిందని ఎస్ఐ డి.మహేందర్ లాల్ గురువారం తెలిపారు.

# ఈనెల 4వ తేదీన 22వ ఏకాదశి మహాయజ్ఞం

**కట్టంగూర్, మే 2,ప్రభాతవార్త** లోక కళ్యాణం కోసం స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో తన పెట్టిన వార్షిక ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈ నెల నాలుగో తేదీ శనివారం ఉదయం 9 గంటలకు 22వ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. ఈయగంలో పాల్గొనేందుకు ఆసక్తి గల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు

-మతతత్వ బీజేపీని చిత్తుగా ఓడించాలి

-భారీ మెజార్టీతో రఘువీరారెడ్డిని గెలిపించాలి

-మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి

మునగాల ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఏ ఒక్క సీటు రాదని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులతో టచ్‌లో ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత వారందరూ కాంగ్రెస్‌లో చేరుతున్నారని, దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. మతతత్వ బీజేపీ పార్టీని రాష్ట్రంలో చిత్తుచిత్తుగా ఓడించాలని, బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని, లోపాయకరా ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డిని బారి మెజార్టీతో గెలిపించాలని, నిత్యం ప్రజల పక్షాన ఉండి పోరాడే కమ్యూనిస్టు పార్టీలు ఈ ఎన్నికల్లో మాతో కలిసి రావడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. మునగాల మండలం నుండి పదివేల మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. 44 బూతులలో ఉన్న కార్యకర్తలు నాయకులు ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని, ఎన్నికల తర్వాత ఏ బూతులో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ మెజార్టీ వచ్చిందో ఆ కార్యకర్తల, నాయకుల కష్టాన్ని గుర్తించి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,





వేనేపల్లి చంద్రరావు, చెవిటి వెంకన్న, జూలకంటి రంగారెడ్డి, శంకర్ నాయక్, నాగార్జున రెడ్డి, పాండురంగారావు, జడ్పీటిసి ప్రమీల శ్రీనివాస్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

నడిగూడెం,మే02, ప్రభాతవార్త :



గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు తోడ్పాడాలన్నారు. ఆర్ఎంపీల శిక్షణకు ఇచ్చే ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు ప్రభుత్వం అందజేయాలని కోరారు. గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.శ్రీరాములు, కార్యదర్శి సైదులు, గౌరవ అధ్యక్షుడు వీర బాబు, సత్యనారాయణ, గురుస్వామి, వీరబోయిన సైదులు, ప్రభాకర్, అర్జున్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో 2కే 24 జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్

-టెక్నో ఫెస్ట్‌కు హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థినిలు



కోదాడ రూరల్, ప్రభాతవార్త :స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మే 2,3 తేదీలలో 2కే 24 జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గాంధీ తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఈ ఫెస్ట్‌కు విద్యార్థినిలు హాజరు కానున్నారని తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నో క్విజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెస్ట్‌కు ముఖ్య అతిధిగా జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.ఎస్.సురేష్ హాజరువుతున్నట్లు తెలియజేశారు. కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సి.హెచ్.నాగార్జునరావులు మాట్లా డుతూ .. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్ కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్‌లతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభా పాటవాలు వెల్లడవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెస్ట్ కన్వీనర్‌లు డా.అజాజ్ నరేష్‌రెడ్డి, హెచ్‌వోడీలు రమేష్, ప్రవంతి, జనార్ధన్, పీవో కృష్ణారావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నడిగూడెం,మే02,ప్రభాతవార్త :



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు గాను తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ హేమమాలిని మాట్లాడుతూ .. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నందున వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రమాద సంకేతాలు గుర్తిస్తే వెంటనే వైద్యసహాయం తీసుకోవాలని అన్నారు. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీలకు చేరితే తలనొప్పి వస్తే, కండరాల బలహీనత ఏర్పడితే, గందరగోళ పరిస్థితి నెలకొంటే వెంటనే డాక్టర్‌లను సంప్రదించాలని అన్నారు. విపరీతమైన దాహం వేసినా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఏఎస్సై జగన్‌మోహన్, వైద్యాధికారి హరికృష్ణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హస్పిటల్ సీజ్

కోదాడ రూరల్, ప్రభాతవార్త :




పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రిల్లో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా.కోటచలం ఆధ్వర్యంలో అధికారులు బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. హుజుర్‌నగర్ రోడ్డులో గల శ్రీహృదయాలయ వైద్యశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకుని ఆసుపత్రులను నిర్వహించుకోవాలని, అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయి అర్హత పత్రాలు సమర్పించేంత వరకు ఆసుపత్రిని మూసి వేయనున్నట్లు తెలిపారు. వైద్యులు తమ అర్హతలను, రిజిస్ట్రేషన్ నెంబర్లను విధిగా ప్రదర్శించాలని, తప్పుడు ధృవ పత్రాలు, అర్హత పత్రాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు వ్యాధులను నిర్ధారించి ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాలని, దీనికి సంబంధించి ఇటీవల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన అధికారుల బృందంలో డా.నిరంజన్, డా.వెంకటరమణ, డా.కళ్యాణచక్రవర్తి, అంజయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పశువైద్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి

కోదాడ రూరల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పశువైద్యకేంద్రాన్ని గురువారం జిల్లా పశువూద్యాధికారి ఏ.కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వేసవిలో పశుపోషణ, పశు యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న నీటి తొట్లలను వినియోగంలోకి ఉంచుకొని మూగజీవాల యొక్క దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఇటీవల నిర్వహించిన గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు పశువైద్య సిబ్బందిని అభినందించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం మండల పశువైద్యాధికారి డా.నాగేంద్రబాబు మాట్లాడుతూ .. మండలంలోని గ్రామాలలో వేసవిలో పాడిపశువుల సంరక్షణ, యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.



# గ్యారెంటీల అమలులో విఫలం

నడిగూడెం,మే02,ప్రభాతవార్త :

మండలంలోని కరివిరాల గ్రామంలో బీజేపీ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. నల్గొండ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మండల ఎన్నికల ఇంచార్జ్ బండారు కవిత అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ... రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఈ విషయాన్ని తెలియపరచాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు అడిగే అర్హత లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల కార్యకర్తలు, బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దున్న సతీష్, లతీఫ్, శోభారాణి, పాపయ్య, నాగరాజు, బాలకృష్ణ, వీరేంద్రవర్మ, వీరన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్‌కు మద్దతుగా సిపిఎం నేతల ప్రచారం

**కట్టంగూర్, మే 2,ప్రభాతవార్త**

కార్మిక హక్కులను కాల రాస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి, కార్మికుల పోరాటాలకు పక్షాన నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటీయూ) జిల్లా అధ్యక్షులు పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు.బుధవారం రాత్రి చెర్వు అన్నారంలో హమాలి,భవన నిర్మాణం, మోటారు ట్రాన్స్‌పోర్టు, గ్రామ పంచాయతీ కార్మికులు కలిసి ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి సర్కార్ గత పది సంవత్సరాల నుంచి కార్మిక చట్టాలను మార్చి 8 గంటల పని దినాన్ని లేకుండా చేసి 12 గంటల పని దినాలను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పున్న అంజయ్య,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్,గ్రామ హమాలి యూనియన్ అధ్యక్షులు అద్దంకి భిక్షం, దెండె లింగయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎల్ల వెంకన్న,దాసరి నర్సింహా, కృష్ణయ్య, తాపీ మేస్త్రీలు అద్దంకి రామస్వామి,నగేష్,చిలుముల రామస్వామి, మాజీ సర్పంచి రెడ్డిమల్ల భిక్షం, వివిధ సంఘాల నాయకులు,వెంకన్న, చిలుముల గోపయ్య, గద్దపాటి రామస్వామి, తెలు వెంకయ్య, మక్త సైదులు, దెండె రామ లింగయ్య, కన్నెబోయిన వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.






## మేడే సందర్భంగా జెండాఆవిష్కరణ

**నార్కట్‌పల్లి, మే 2, ప్రభాతవార్త**



కార్మికులు శ్రమజీవులు వారి నెత్తురోడి చేసిన పోరాట ఫలితమే కార్మికుల 12 గంటల పని సమయాన్ని 8 గంటల పని దినంగా మార్చడం అని సిపిఎం పార్టీ జిల్లా సైటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.మేడే సందర్భంగా గురువారం మడలంలోని ఔరవాణి గ్రామంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.కార్యక్రమంలో కల్లూరి కంఠమహేశ్వరం, మండల కమిటి కృష్ణారెడ్డి, నాగచారి, పెద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మోదీ భువనగిరిలో బూరను గెలిపించాలి

**బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్**



**కట్టంగూర్, మే 2,ప్రభాతవార్త** మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో ప్రధానిగా మోదీని భువనగిరిలో ఎంపిగా డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలకేంద్రంతోపాటు దుగినవెల్లి గ్రామాల్లో నిర్వహించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సీనియర్ నాయకులు పులకరం శంకర్, ముడుసు బిక్షపతి, నీలం నాగరాజు, బెజవాడ సంతోష్, పులకరం కార్తీక్, లక్ష్మి, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలకేంద్రమైన కట్టంగూర్‌లో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి పథకాలను వివరిస్తూ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, గుండు వెంకన్నగౌడ్, పల్లె సైదులు, చెరుకు నాగరాజు,ఒరుగంటి హరిబాబు, పెద్ది సతీష్‌గౌడ్, అంతటి సతీష్‌గౌడ్, పర్నె రాజశేఖర్‌రెడ్డి, బత్తిని నాగరాజుగౌడ్, ఐతగోని శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకోసం పోరాడే జహంగీర్‌నే గెలిపించాలి

**నార్కట్‌పల్లి, మే 2, ప్రభాతవార్త** నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ నిరంతరం ప్రజాసేవకే అంకితమయిన భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి.జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజాతీర్పును అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండలంలోని ఔరవాణి గ్రామంలో జహంగీర్ గెలుపుకు సహకరించాలని ప్రజలను కోరుతూ ఇంటింట ఇప్రచారం నిర్వహించి మాట్లాడారు.తన జీవితంలో 35 సంవత్సరాలు ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ, వారి పరిష్కారాలకు కృషి చేసిన నాయకుడు ఎండి.జహంగీర్ అన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతునిచ్చిపార్లమెంటులో మన సమస్యలకు ఒక గొంతుకను మనమే ఎన్నుకుని పంపాలని ఆయన కోరారు.కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కల్లూరి కంఠమహేశ్వర్, మండల కమిటి సభ్యులు కృష్ణారెడ్డి, నాగచారి, నరసింహ, పుచ్చకాయ యాదగిరి రెడ్డి, పెద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ఇంటింటి ప్రచారం

**మండలవ్యాప్తంగా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు**



**కట్టంగూర్, మే 2,ప్రభాతవార్త** మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురు వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని అయిటి పాములలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలకేంద్రంలో పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బూతుల వారీగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండ లింగస్వామిగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, కొంపెల్లి యాదయ్యగౌడ్, గద్దపాటి దానయ్య, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, పోగుల చంద్రయ్య, గోశిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి సైదులు, బొజ్జ శ్రీను, ముక్కాముల శ్రీను, మద్దెల శంకర్, కొంపెల్లి లక్ష్మయ్య, కొంపెల్లి సైదులు, షేక్ సలీమ్, ఐతగోని సైదులుగౌడ్, మేడి విజయ్‌కుమార్,ఈసం లింగయ్య, చెవుగోని శంకర్, కాటేఘర్ సత్యనారాయణ, చెరుకు వెంకన్న పాల్గొన్నారు.

## కట్టంగూర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కట్టంగూర్,మే 2,ప్రభాతవార్త**

మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కట్టంగూర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబర్చినట్లు కట్టంగూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య వెల్లడించారు. ఈమేరకు ఆయన అందించిన వివరాల ప్రకారం కట్టంగూర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థుల్లో మొత్తం 103మంది పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 97మంది ఉత్తీర్ణులు కాగా అరుగురు ఫెయిల్ అయ్యారని, పాఠశాల విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. ఇందులో ఊట్కూరి పంచశ్రీ 9.7మార్కులు, జాల కల్యాణి 9.7, వై.తారాశ్రీ 9.5, జి.అంజలి, జి.పావని, వై.ప్రణవి, బి.గణేష్‌లు 9.3జిపిఏ సాధించినట్లు చెప్పారు.ఈసందర్భంగా పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించడంపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

## దేశ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం-ఉషయ్య

**నార్కట్‌పల్లి, మే 2, ప్రభాతవార్త**

సుస్థిరమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని, అందుకే ఈ సారి హస్తం గుర్తుకు ఓటు వేసి కేంద్రంలో కాంగ్రెస్ కు అధికారం వచ్చేలా ఈ నెల 13 ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు సహకరించాలని, భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కోరారు.గురువారం భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు చామల గెలుపుకోసం మండలంలోని యల్లారెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు రేగట్టె సతీష్, చిక్కుళ్ళ శివ, సూర అశోక్, అంజి, చందు, మేడి నవీన్, వార్డు సభ్యులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపు కోసం చల్లూరు శివాలయంలో ప్రత్యేక పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ కుమార్ రెడ్డి గెలవాలని గురువారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు భీమగాని బాల్ నరసయ్య, మునిగడప కనకయ్య, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, సీనియర్ నాయకులు శాగ నవీన్, బడే రామచందర్, గ్యార రాములు, కొండపాక మధు, సిధారపు మహేందర్, పోతరాజు మల్లేశం, బత్తిని సత్యనారాయణ, బడే కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంగునూరి మనీ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు పల్లెపాటి ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బడే రేవంతన, యూత్ కాంగ్రెస్ నాయకులు వర్కల కార్తీక్, సిదారపు భరత్, అనిల్ కుమార్, గణపురం సాగర్, పూజారి శంకుభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ భూముల కౌలు బహిరంగ వేలం

**నార్కట్‌పల్లి, మే 2, ప్రభాతవార్త**

మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలం నేడు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సమక్షంలో నిర్వహించనున్నట్లు దేవాలయ వ్యవస్థాపక చైర్మన్, ఇంచార్జ్ మూనేజర్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు వివరాల కొరకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణి

## ..గాంధీజీ ఫౌండేషన్



**చండూరు,2మే,ప్రభాతవార్త:**

2 సంవత్సరాల వరకు ప్రతి నెల 20 మంది నిరుపేదలకు ఒక్కరికీ వెయ్యి రూపాయల విలువగల నిత్యావసర సరకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల 1నుండి ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణిలో భాగంగా గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 5వ నెల పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలు సేవ చేయాలనే లక్ష్యంతో కుటుంబ సభ్యులమంతా తీసుకున్న నిర్ణయం అని ,భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందన్నారు.ఉన్నంతవరకూ మా కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. మండు టెండలను దృష్టిలో పెట్టు కుని చండూరు చౌరస్తాలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ,ప్రజలందరూ దీనిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోటి వెంకటేష్ యాదవ్,కృష్ణారెడ్డి, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, భూతరాజు దశరథ,కారింగు రామ్మూర్తి , గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భూతరాజు శ్రీకాంత్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం ఉచితంగా అందిస్తాం

### ...సిపిఎం

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**



పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు ఉచితంగా విద్య వైద్యం అందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ పాలడుగు నాగార్జున అన్నారు.గురువారం మర్రిగూడ మండలం తుమ్మడపల్లి , తిరుగండ్ల పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఉపాధికూలీలతో మాట్లాడారు. సిపిఎం పోరాట ఫలితంగానే ఉపాధిహామీ చట్టం వచ్చిందని ,అయినప్పటికీ రోజు కూలీ 200 మాత్రమే ఇస్తున్నారన్నారు. సిపిఎం అభ్యర్థులను గెలిపించినట్లయితే ఉపాధిహామి 600 రూపాయలు 210 పని దినాలు గ్యారెంటీ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. రోజుకోపార్టీ మారే నాయకులను నమ్మవద్దని , దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ,రాజ్యాంగాన్ని తొలగిండానికి కుట్రలు చేసేవాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే పోలింగ్ రోజు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,సహాయ కార్యదర్శి నీలకంఠ రాములు, మండల కమిటి సభ్యులు కొట్టం యాదయ్య, వెంకటయ్య,అంజయ్యాచారి, దామెర లక్ష్మి, ఆయిలు కృష్ణయ్య, ప్రతాపరెడ్డి, అమృత, యాదమ్మ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశం(ఈ నెల 3కు) వాయిదా

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**



కోరం లేకపోవడంతో మర్రిగూడ సర్వసభ్య సమావేశం నేటికి వాయిదా పడింది.గురువారం ఇన్చార్జ్ ఎంపిపి కట్కూరి వెంకటేశం గౌడ్ అధ్యక్షతన నిర్వహించాల్సి న సమావేశానికి ఇద్దరు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. దీంతో ప్రజా ప్రతినిధులు గైర్హాజరుతో కుర్చీలు వెలవెల బోయాయి.ఆయా శాఖల సంబందిత అధికారులు సైతం హాజరుకాలేదు.ప్రజా సమస్యలు పరిష్కరించాల్సి న సభలో సభ్యులు రాకపోవడంతో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి న సభను 12 గంటలకు వాయిదా వేశారు. అయినా సభ్యులు కోరం లేకపోవడంతో ఎంపిడివో నేటికి(ఈ నెల 3కు) వాయిదా వేస్తుననట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిపి , వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, పాశం సురేందర్‌రెడ్డి, ఎంపిడివో సిజి మునయ్య ,సూపరిండెంట్ యాకోబు,ఆయా శాకల అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారంలో పాల్గొనండి

### ...ఇంచార్జ్ ఎంపిపి కట్కూరి వెంకటేష్ గౌడ్

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**



పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారంలో పాల్గొనాలని మర్రిగూడ ఇంచార్జ్ ఎంపిపి కట్కూరి వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు పదవులు లేనందున అధికారులు మొక్కుబడిగా ప్రజా సమస్యలు తీర్చుస్తున్నారని ,అట్టి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎంపిటిసిలు నేడు నిర్వహించబడే సర్వసభ్య సమావేశంలో విధిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్,మండలబిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చెరుకు శ్రీరాములు గౌడ్, పగడాల రఘు,సుంకరి మల్లేష్‌గౌడ్, వట్టికోటి శేఖర్, పోలె సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## పుర వీధులగుండా పాశం ప్రచార హోరు

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలంలోని ఖుదాభక్షిపల్లి గ్రామంలో మర్రిగూడ జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుర వీధులగుండా హస్తం గుర్తుపై ఓటు వేయాలని గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఊరుపక్క జంగయ్య, సిపిఐ గ్రామశాఖ మేతరి యాదయ్య, కార్యదర్శి పొట్ట గిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని మర్రిగూడ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్ అన్నారు. గురు వారం మండల విలేకరులతో మాటా డుతూ మర్రిగూడ మండల స్థాయిలో పదివేల మెజార్టీ పై చిలుకు రావడానికి నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు.మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ స్థాయిలో కూడా భారీ మెజార్టీ మెజార్టీ సాధించడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.మర్రిగూడ మండలంలో సర్పంచులు, ఎంపిటిసిలు ,నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థి గెలుపుకోసం ,అత్యధిక మెజార్టీకోసం సైనికుల్లా పని చేయాలని ఆయన కోరారు.

## చలివేంద్రం ప్రారంభం

**నాంపల్లి,2మే,ప్రభాతవార్త:**



నాంపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ శ్రీ వేణుగోపాల స్వామి గుడి వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్ ప్రారంభించారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు, బాటసారుల దాహం తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఇలాంటి సేవాకార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కోట్ల శేఖర్,నరసింహ,అశోక్,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల ప్రచారంలో ఉపాధి కూలీలతో ..బిజెపి నాయకుల మాటామంతి

**మర్రిగూడ,2మే,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపాధి కూలీలకు వివరిస్తూ భువనగిరి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలంటూ మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పాతలావత్ రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు పందుల రాములు గౌడ్,వేనేపల్లి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు సిలువేరు వెంకటేష్, మండల కార్యదర్శి గ్యార రామ లింగం, బూత్ అధ్యక్షులు బండి కిషోర్, పిట్టల చంద్రమౌళి,నల్ల శంకర్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటంపేట శేఖర్, మండల నాయ కులు ఎస్ఎస్ కోడిచెర్ల రవి, అభిలాష్, లక్ష్మణ్,పానగంటి సందీప్, నూకల రమేష్, రోహిత్, సిలువేరు రమేష్, కార్యకర్తలు,నాయకులు, పాల్గొన్నారు.






# దేశ రక్షణ, ప్రగతి మోడీతోనే సాధ్యం

### బిజెపి నాయకుడు బొడిగె అంజయ్య గౌడ్

చిట్యాల రూరల్, మే 2, (ప్రభాతవార్త):

దేశ రక్షణ, ప్రగతి ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని బిజెపి నాయకుడు బొడిగె అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆపార్టీ నాయకులు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్, మొహమ్మద్ జావేద్, ఉప్పాగుల నాగరాజుతో కలిసి ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలంటూ శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీలు అమలు చేశాకే ఊళ్లోకి రానివ్వాలన్నారు. రైతులకు సాలీనా రూ. 6వేలు అందిస్తున్న ప్రధాన మోదీకి ప్రజలు అండగా నిలవాలన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల నిర్మించడమే కాకుండా ఉజ్వల్ యోజన పేరుతో ఉచిత గ్యాస్ కనెక్షన్ల పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందజేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తు సుస్థిరత, అభివృద్ధికి ఎంపి ఎన్నికల్లో మరోసారి బిజెపికి ఓటు వేయాలని కోరారు.



దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేసిన ఘనత ప్రధానికే దక్కిందన్నారు. 2014లో ఎంపిగా పనిచేసిన బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నియోజకవర్గానికి రూ. 9వేల కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశాడని గుర్తు చేశారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే ఢిల్లీలో మోడీ భువనగిరిలో బూరను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు నమ్మి మోసపోకుండా మోడీ నాయకత్వాన్ని బలపరిచి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి లోక్‌సభకు పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కొండ శివ, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తటూరులో మేడే ఉత్సవాలు

రామన్నపేట, మే2 (ప్రభాతవార్త



మండలంలోని ఉత్తటూరు గ్రామంలో బుదవారం రాత్రి కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కుచట్టం ప్రధాన కార్యదర్శి మేడి మల్లేష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావలని కోరారు. అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామశాఖ అధ్యక్షులు మేడి స్వామి, ఉపాధ్యక్షులు మేడి పరుశరామ్, కోశాధికారి మేడి సురేష్, ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, పోతుల భగవంతం, పొట్టరి నరసింహ, కోళ్ళ కిష్టయ్య, నాగరాజు, మేడి స్వామి, అంజయ్య, బందెల ప్రవీణ్, నూనె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతపరమైన విద్వేశాలు సృష్టిస్తుంది


రామన్నపేట, మే2 (ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ దేశంలో మతపరమైన విద్వేశాలు సృష్టిస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్ ఆరోపించారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 5, 6, 7 వార్డులలో కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 400సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బి.జె.పికి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కే.సీ.ఆర్ రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారని వీటిని తిప్పి కొడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ఆరు గ్యారెంటీల అమలుతో విజయవంతంగా పాలనను అందిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహూల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గోదాసు శిరీషపృధ్వీరాజ్, ఎం.పి.టి.సి ఎం.డి రేహాన్, ఊట్కూరి నర్సింహ, వనం చంద్రశేఖర్, మహ్మద్ నాసర్, సాల్వేరు లింగం, ఎం.డి అక్రం, కేశవదాస్ వెంకటేశం, ఆముద లక్ష్మణ్, మహ్మద్ బషీరుద్దౌల, మహబూబ్‌అలీ, కోట సుధాకర్, లవణం సాయికుమార్, మహ్మద్ రిజ్వాన్, బట్టె సంతోష్‌కుమార్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్ పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

చిట్యాల రూరల్, మే 2, (ప్రభాతవార్త):



ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కమిటి సభ్యురాలు ఆరుణ జ్యోతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో జహంగీర్ గెలుపును కోరుతూ ఆపార్టీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్ళి ప్రచారాన్ని నిర్వహించారు. మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు మల్లం మహేష్ జిట్ట సరోజ, మండల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ, సత్తయ్య, పాపయ్య, పాబుద్దీన్ పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలి : సిపిఎం

చిట్యాల రూరల్, మే 2, (ప్రభాతవార్త):

పేద ప్రజల హక్కుల పరిష్కారం కోసం నిస్వార్ధంగా నిరంతరం పోరాడుతున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు అవిశెట్టి శంకరయ్య కోరారు. గురువారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామశివారులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి సిపిఎం ఎంపి అభ్యర్థి జహంగీర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల్లో కోత విధించి పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు మళ్ళిస్తుందని ఆరోపించారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనుల చట్టాన్ని తీసేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై



పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కోనేటి రాములు, రూపని ఐద్దయ్య, వీరమల్ల బీచంద్రయ్య, మామిళ్ళ వెంకటయ్య, బొమ్మగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుని మాతృమూర్తి మృతిపట్ల సంతాపం

నార్కట్‌పల్లి, మే 2, (ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల మారయ్య మాతృమూర్తి మిర్యాల వజ్రమ్మ అకాల మరణం చెందగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, మొదుగు శేఖర్ రెడ్డి, సైదులు, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్ గెలుపు కొరకు ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం

కేతేపల్లి, మే 02, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండల కేంద్రంలో భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపుకొరకు ఇంటింటికి తిరిగి చెయ్యి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, మే 2, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంకి చెందిన రుద్రవరం కిష్టయ్య మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నూతి సైదులు ముదిరాజ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం సహదేవులు, శంకర్, స్వామి, చంద్రయ్య, రామచంద్రు, నగేష్, లింగస్వామి, కృష్ణ, మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ జారీ

మొదటి పేజీ తరువాయి

10న నామినేషన్లను పరిశీలిస్తారు. 13వ తేదీ నామినేషన్ ఉపసంహరణకు తుది గడువు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. ఈ నెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ల స్వీకరణకు ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌ను నియమించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేని పక్షంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ నిమానేషన్లను అభ్యర్థుల నుంచి స్వీకరిస్తారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,61,806 మంది ఓటర్లు నమోదయ్యారు. మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 600 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఏప్రిల్ 30 వరకు ఓట్ల నమోదు గాను వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 9న తుది జాబితా ప్రకటించనున్నారు. ఇది ఇలా ఉండగా 2021లో జరిగిన ఎన్నికల్లో పట్టబద్దుల ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్ని కయ్యారు. గత సంవత్సరం నవంబర్‌లో శాసనసభ ఎన్నికలు జరగగా ఆయన జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ క్రమంలో రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నేడు మరి కొంతమంది అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకవైపు లోక్‌సభ, మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల వేడి పుంజుకుంది.

## నేడు రోడ్‌షోలో పాల్గొననున్న బీఆర్ఎస్ మాజి మంత్రి హరీష్‌రావు

**చండూరు, 2మే, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ రోడ్ షో శుక్రవారం సాయంత్రం చండూరు మున్సిపాలిటీ నిర్వహించనున్నారని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మాజి మంత్రి హరీష్‌రావు పాల్గొననున్నట్లు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చండూరు మండలంలోని ప్రజలు ,కార్యకర్తలు ,పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరగోని వెంకన్న, కోడి వెంకన్న, మాజీ సర్పంచులు, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో భాజాపాని ఓడించాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**మోతె, 2మే, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాజాపాని ఓడించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. భారతీయ జనతాపార్టీ మతం పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దేశంలో మత విద్వేషాలను సృష్టిస్తుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, భారతీయ జనతాపార్టీ రిజర్వేషన్‌లను తీయాలని చూస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని ఖూనీ చేశారని, తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల తరువాత బారాస పార్టీ ఉండదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని , ఆరు గ్యారెంటీల్లో 5 అమలు చేసిందని, నియోజకవర్గానికి 240కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ నుండి మండలానికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తామని, మండలం నుండి కోదాడ నియోజకవర్గానికి డబల్‌రోడ్డు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే చందర్‌రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవత్సరాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్సారెస్పీ కాలువను కాంగ్రెస్ తీయించిందని, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని వారు గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. బూతులవారిగా సమీక్ష నిర్వహించాలని ,ఎక్కువ మెజార్టీ తెచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కు మండల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ కేసులతో ప్రభుత్వం బెదిరిస్తుంది :

### మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**రామన్నపేట, మే2 ప్రభాతవార్త :** ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న బిఆరెస్ కార్యకర్తల, నాయకులపై అక్రమ కేసులు పెట్టి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం రాత్రి జరిగిన రోడ్‌షోలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎం.పి అభ్యర్థి క్యామ మల్లేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బిఆరెస్ ఎన్నికల ప్రచారానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక సి.యం కే.సీ.ఆర్‌పై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి ఆయనపై ఆంక్షలు విధించి రెండు రోజులపాటు ప్రచారాన్ని అడ్డుకునేలా చేసాదని, నియోజకవర్గంలో బిఆరెస్ సోషల్‌మీడియా ప్రతినిధులపై పోలీసులతో దాడులు చేయిస్తున్నారని తెలిపారు. ఎం.పిగా క్యామ మల్లేష్‌ను గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజలకు సేవచేస్తారని, రాష్ట్రంలో అన్నివర్గాలకు బిఆరెస్ అధినేత కే.సీ.ఆర్ సమన్యాయం పాటించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, నాయకులు ఎం.పి.టీ.సి వేమవరం సుధీర్‌బాబు, బొక్కా మాధవరెడ్డి, కంభంపాటి శ్రీనివాస్, పోషబోయిన మల్లేషం, బందెల రాములు, పున్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అదనపు బి.యులకు ఎఫ్.ఎల్.సి. నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాకు చేరుకున్న అదనపు బి.యులను ఈవీఎం గోదాంలో ఎఫ్.ఎల్.సి చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంలో చేపట్టిన ఎఫ్.ఎల్.సి నిర్వహనను యస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్.లతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు జిల్లాకు 1200 అదనపు బి.యులను తెల్పించి 12 మంది ఈ.సి.ఐ.ఎల్ ఇంజనీర్లతో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి రోజు ఎఫ్.ఎల్.సి చేపట్టడం జరిగిందని తదుపరి ర్యాండమైజేషన్ అలాగే సెగ్రిగేషన్ తదుపరి నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓలు సూర్యాపేట వేణు వేణుమాధవ్, కోదాడ సూర్యానారాయణ, హుజూర్‌నగర్ శ్రీనివాస్, బి.ఆర్.ఎస్.పార్టీ నుండి నవరాల సత్యనారాయణ, బి.జే.పి నుండి అబిడ్, బి.యస్.పి. నుండి స్టాలిన్‌లు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ వైపు : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

### కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**చౌటుప్పల్, మే 2 ప్రభాతవార్త :** కెతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి సమక్షంలో నేలపట్లకు చెందిన కోడెం రాములు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలోని తంగడపల్లి చౌరస్తా వద్ద చిరు వ్యాపారులను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తూ ప్రజా ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు ఆకర్షితులౌతున్నారన్నారు. అభివృద్ధికి ఆకర్షితులౌతున్న ప్రజలు కాంగ్రెస్‌లోకి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తప్పా ఇతర పార్టీలకు స్థానం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, భ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మండల నాయకులు ఉబ్బు వెంకటయ్య, ఎండి.హన్నుబాయి, గుండు మల్లయ్యగౌడ్, బొంగు జంగయ్యగౌడ్, పిల్లలమర్రి శ్రీనివాస్, చోటేబాబా, నేలపట్ల నాయకులు పాలమాకుల నర్సింహా, మాజీ ఉప సర్పంచ తడక వెంకటేశం, పాలమాకుల యాదయ్య, గుండు నర్సింహా, కొరగోని నర్సింహా, పబ్బు శ్రీనివాస్, పాలమాకుల శ్రీధర్, పాలమాకుల వెంకటేశం, నర్సింగ్, మేడి నరేష్, నర్సింహా, గుర్రం వెంకటేశ్వర్లు, బోడపట్ల బాలనర్సింహా, బీరప్ప, యన్నమల్ల బాబు, మధు, వెంకటేశం, మహేష్, సురేష్, హరినాథ్, సాయి, బాలాచారి, పవన్, శ్రీనివాస్, దానయ్య తదితరులున్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలి




**రూట్ మొబైల్స్ సిబ్బంది విధులు ప్రధానం**

**ప్రశాంత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పనిచేయాలి**

**ఎస్పీ రాహుల్ హెగ్డే**

**ప్రభాతవార్త సూర్యాపేట:** ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ సిబ్బంది విధులు ప్రధానమైనవి. రూట్‌లో వచ్చే గ్రామాల స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలి. పోలింగ్ బూతుల వద్ద అధికారులు, సెక్టార్, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులతో కలిసి పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గురువారము జిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్ మొబైల్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మట్లాడారు. సూర్యాపేట, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని రూట్ మొబైల్స్ డ్యూటీ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి వాటి స్థితిగతులపై నిశిత పరిశీలన చేయాలన్నారు. విధి నిర్వహనలో ఉన్న అధికారులంతా వారి అధికారిక ఫోన్ నెంబర్లు వివరాలు కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూములకు తరలించే విషయంలో రోడుడన మొబైల్ సిబ్బంది విధులు ఎంతో ప్రధానమైనవి అన్నారు. పోలింగ్ కేంద్ర అధికారి అనుమతి లేకుండా కేంద్రాల్లోకి సిబ్బంది వెళ్లవద్దన్నారు. మొబైల్ ఫోన్స్‌ను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించచన న్నారు. పోలీస్ నోడల్ అధికారులు తమ పరిధిలో సిబ్బందితో సమావేశం నిర్వహించి విధుల నిర్వహణపై దిశా నిర్దేశం చేయాలని, పరిస్థితులకు తగ్గట్లు సిబ్బందిని సమాయత్తం చేయాలని సూచించారు. ట్రబుల్స్ మాంగర్స్‌ను కట్టడి చేయాలని, అక్రమ రవాణాపై నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే, ప్రలోభాలకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, డీఎస్పీలు రవి, మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, శ్రీను, రఘువార్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయం ఒక గంట పొడిగింపు



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టరన, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆదేశాలు జారీ చేయగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేయగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పొడగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో వారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నల్లగొండ జిల్లాలోని పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల లోక్‌సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ముఖ్యంగా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మే 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్‌లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆమె కోరారు.

## లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు





**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని గురువారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, కళ్యాణ్ కుమార్ దాస్, ఆమోగ్ జీవన్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తిలతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు హాళ్ళను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి ఓట్ల లెక్కింపుకు వినియోగించనున్న టేబుల్లు, పోలింగ్ కేంద్రాలు, సిసి టీవీల ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పోలీసు అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ట్రాన్స్ కో ఎస్ ఈ చంద్రమోహన్, పిఆర్ ఈఈ భూమయ్య, డి ఈ నాగయ్య, కలెక్టరెట్ ఏఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

## నల్లగొండలో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్

**గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు**




**నల్లగొండ అర్బన్, మే 2, ప్రభాతవార్త:** నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. గురువారం కాంగ్రెస్ యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని నల్లగొండ, కనగల్ మండలాలకు చెందిన దాదాపు వందమంది ముఖ్య కార్యకర్తలు హైదరాబాద్‌లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంతో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు శుభ పరిణామమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. పాత, కొత్త నేతల సమన్వయంతో పార్లమంఎట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ దిశగా పని చేయాలని సూచించారు. అడగ్గానే అపాయింట్మెంట్ ఇచ్చి తమ వర్గీయులను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గుత్తా అమిత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మారదర్శకత్వంలో తామంతా పని చేస్తామని గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డితో పాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, కనగల్ జడ్పీటీసి చిట్లం వెంకటేశం తదితరులు ఉన్నారు.

## దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచేది నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం

**కేసిఆర్, మోడీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**దేశంలో ఇండియా కూటమిదే విజయం**

**తెలంగాణలో బీఆర్ఎస్ ఖతం**



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** దేశంలోనే అత్యధికంగా మెజార్టీతో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలవబోతున్నారని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గునుగుంట్ల అయ్యప్ప ఫంక్షన్‌హాల్ నుంచి శ్రీనివాస థియేటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ, కేసిఆర్ ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 నెలలు కాకముందే ఏమి చేశారని ప్రతి పక్షాలు అంటున్నాయని, 120 రోజుల్లో కోదాడ నియోజకవర్గానికి రూ.240 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల రూపు రేఖలు మారుస్తామని అన్నారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరికొన్ని ఎంపీ నిధులతో నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. తెలంగాణలో టీఆర్ఎస్ ఖతం అవుతాదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి, పుల్లారెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎర్నేని బాబు, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, డేగ కొండయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్‌లు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 6గంటలకే ఉపాధి పనులు ప్రారంభించాలి

## ఉపాధి పనుల చెల్లింపులన్నీ అన్లైన్ చేయాలి

## -జిల్లా గ్రామీణాభివృద్ధికారి నాగిరెడ్డి

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు ఉదయం 6గంటలకే పని ప్రదేశానికి వెళ్లి పనులు ప్రారంభించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథకం సంచాలకులు నాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో పాటు ఉపాది హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో జరుగుతున్న వివరాలు, చేస్తున్న పనులు, పొందుతున్న వేతనం కూలీ డబ్బులచెల్లింపు తదితరాంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉపాధి పనులచెల్లింపులన్నీ అన్లైన్ చేయాలని,పని ప్రదేశంలో కనీస మౌలిక వసతులతో పాటు ,నిర్థిష్టమైన కొలతలతో పనులు చేయించి గరిష్ట వేతనం పొందేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 150 మందికి తగ్గకుండా లేబర్ రిపోర్టు ఉండాలని, లేబర్ రిపోర్టుకు, వేజ్‌పేమెంట్, మెటీరియల్ పేమెంట్ ఇవన్నీ ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నందున అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు.



కూలీ ఎకౌంట్‌కు అదార్ అధికృతతో పాటు ఎన్‌పిసిఎ మ్యాపింగ్ చేయాలన్నారు.అదే విధంగా ఎన్ఎంఎంఎస్ హాజరు 100శాతం అమలు చేసి మొదటి బ్యాచ్ క్లోజింగ్ మస్టర్ సోమవారం నాడు, రెండో బ్యాంచ్ క్లోజింగ్ మస్టర్ గురువారం అం దజేయా లన్నార ు.గ్రామపంచాయతీలో నిర్వపి ాస్తున్న వననర్స రీలను సాంకేతిక సహాయకులు, పంచాయ ుతీకార్యదర్శులు సందర్శించి 5,500 మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రతి నెల చివరి శనివారం రోజు గార్ దివాస్ సందర్భంగా ఉపాధిహామీ పనులపై చర్చిం చేందుకు గ్రామసభ నిర్వహించాలన్నారు. కనీస వేతనం 200కంటే తక్కువ వస్తే క్షేత్ర సహాయకులపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, సూపరింటెండెంట్ కరుణాకర్‌రావు, ఎంపిఓ పద్మ, ఈసి మాచర్ల కళావతి, టిఎలు రాజేశ్వరి, సౌజన్య, శ్రీనివాస్, మిట్టపల్లి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన కాంగ్రెస్ పాలన

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజాపాలన గాడి తప్పిందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని బిఅర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అమలుకానీ హామీలతోకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ప్రజలు గుర్తించారని, ఈ ఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కెసిఅర్ రోడ్‌షోలతోబిఅర్ఎస్‌కు అనూన్య స్పందన వస్తుందని అక్కసుతో ఎన్నికల కమీషన్‌తో రెండు రోజుల ప్రచారాన్ని నిలిపివేయించారని అరోపించారు. రాష్ట్రంలోబిఅర్ఎస్ 15 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పదేళ్లలో బిఅర్ఎస్ పాలనలో జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిచేసినఅరోపణలకు తాము చర్చకు సిద్ధమన్నారు.ౖతుబంధు, కళ్యాణ లక్ష్మి పథకాలు అందడం లేదని విమర్శించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూకసిఅర్ నాయకత్వంలో తెలంగాణ



సస్యశ్యామలంగా ఉందని, నాలుగు నెలలోనే ప్రజలకు ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని, ఒక వైపు నీళ్లు, విద్యుత్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి సమీపంలో ఉన్న టేయింల్‌పాండ్‌లో నీళ్ల డెడ్‌స్టోరీకిచేరాయని, మరో వారం రోజుల్లో మాత్రమే నీళ్ల రానున్నాయని, దీంతో తాగునీటి సమస్య తీవ్రతరం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు మట్టపల్లి సైదులుయాదవ్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, పునాటి లక్ష్మినారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, రవినాయక్, నవీన్‌రెడ్డి, హాతీరాం, కరీం, తిరందాస్ విష్ణు, ప్రకాష్‌నాయక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా ఎండి.జహంగీర్‌ని గెలిపించండి

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

భువనగిరి సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఎండి జహంగీర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్దులలో చిన్ననాటి నుండి ప్రజా సేవే లక్ష్యంగా గత 35 సంవత్స రాలుగా పనిచేస్తున్న ఏకైక అభ్యర్థి ఎండి.జహంగీర్ అని తెలియజేశారు. ఈసారి ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు



రచ్చ గోవర్ధన్, సీపీఎం ఆత్మకూర్ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు ఉప్పల ఇస్తారి, రంగ శివలింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

*తుర్క పల్లి ప్రభాతవార్త:*

బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్స య్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలో ఘర్ ఘర్ బీజేపీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదాపురం, వీరారెడ్డిపల్లి, దత్తాయిపల్లి, ముల్కలపల్లి, బద్దుతండ గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్, గర్భిణీ మహిళలకు 26 వారాల సెలవు, పౌష్టికాహారం, 70 నుండి 140 వరకు ఎయిర్ పోర్ట్లు పెంపు, విశ్వకర్మ యోజన, ఇంటింటికి మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, ఉద్యానవనాలు, వంటి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, బడుగు, బలహీన వర్గాల బీసీ నాయకుడు డాక్టర్ బూర నర్స య్య గౌడ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శత్రు నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు జక్కుల వెంకటేశం, ఏడుముల్ల ఆంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మోత్కుపల్లి బిక్షపతి, మండల కార్యదర్శి రేణిగుంట భాస్కర్, మండల అధికార ప్రతినిధి పాముల రవి, యువ మోర్చా అధ్యక్షులు కానుగంటి భాస్కర్, పాముల రామచంద్రం, రాగుల శేఖర్, తాటికొండ నరసింహులు, మోహన్ నాయక్, నరేంద్ర నాయక్, గుండెబోయిన మహేష్, లెంకల బిక్షపతి, కన్నెబోయిన నరేష్, బరిగే మహేష్, సతీష్, నాగరాజు, నరేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# సైదిరెడ్డిని గెలిపించాలని ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ గురువారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల ఇంచార్జి కనపర్తి సత్యప్రసాద్ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని బూత్ నెం: 149,151లో ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మాలోతుతండాలో సైదిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని తుల్జాభవాని అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ముమ్మరంగాపచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేగావత్ విజయ్,మాలోతు కిషన్, మేగావత్ నరేష్, కె.సుబ్రహ్మణ్యం, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*

నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీ రాంరె డ్డిఅధ్వర్యంలో సంతోష్‌నగర్ తదితర కాలనీల్లో గత మూడు రోజుల నుండి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు గ్యారెంటిలు అమలు చేసిందని, రుణమాఫీ అగస్టు 15లోపు పూర్తి చేస్తామని చెప్పారు. అయన వెంట నాయకులు సైదులు, నరేష్, ఉపేందర్, నవీన్, మహిళా కార్యకర్తలున్నారు.

# సీపీఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సీపీఎం పార్టీ అభ్యర్థి జాంగిర్‌నీ గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావూల పల్లి, ఇంద్రియాల, రామలింగంపల్లి, గౌస్ కొండ, రేవనపల్లి, ముక్తాపూర్, శివారెడ్డి గూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా సీపీఎం పార్టీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ని గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాడని పార్లమెంటులో ప్రజా గొంతు వినిపిస్తాడని అన్నారు. ప్రజల పైన నిరంతరం పోరాటం చేసే నాయకుడిని ఆదరించి సీపీఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, నాయకులు యాదగిరి, కృష్ణ, జగన్, సోమయ్య, ముత్యాలు, శివ, సాయి, ఉదయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అమ్ముకోవద్దంటూ పోస్టర్ల ఆవిష్కరణ

**ఆత్మకర్(ఎస్),2మే,ప్రభాతవార్త:**

ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్లపాటు మోసపోవవడం ఖాయమని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్జాపి గుండు వెంకన్న అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్ గ్రామంలో ఓటు అమ్ముకోవద్దంటూ జై భారత్ ఉధ్యమ సంస్థ వేసిన కరపత్రాలను పంపిణి చేసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుండు వెంకన్న మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసు అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత,నిబద్ధత సమర్థత మొదలైనవాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణపట్ల ఓటర్లు బాధ్యతను చాటి చెబుతూ జై భారత్ ఉధ్యమం ఆధ్వర్యంలో "జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్" ను తెలంగాణ వ్యాప్తగా ఉధృతంగా చేపడుతున్నామని తెలిపారు. ధన ప్రవాహం వెల్లువలా ప్రవహిస్తునన చట్ట సభల్లోకి అడుగుపెట్టగలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదన్నారు. నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లర




దొంగల కంటే హీనమవుతామని , నాయకులు విసిరే డబ్బుకు మన ఆశపడుతున్నామంటే భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతి మనమే లైసెన్స్ ఇచ్చినట్లు అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై భారత్ బిసి పోరట వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దండ వెంకట్‌రెడినడ, బెల్లంకొండ చక్రయ్య, సతీష్,రవి,తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్

## -మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఎన్నికల హామీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయమై ప్రజలు రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. కొండ నాలుకకు ముందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ప్రజలు కాంగ్రెస్ గెలిస్తే అనేక సంక్షేమ పథకాలు అమలైతాయని అనుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా చేసిందని గ్రామాల్లో మండిపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ కాలు పెట్టిన వేళ దరిద్రం పట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, చిరుమర్తి లింగయ్య, టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్,



జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, సూరగాని హరిశంకర్ గౌడ్, పార్లమెంటు ఇన్చార్జి యుగంధర్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అంతరాలు లేని సమాజానికి అవసరమైన విద్య అందించబడుతుంది

## ఉపాధ్యాయ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నేత, ఎమ్మెల్సీ, పడిఎఫ్ ఎమ్మెల్సీల కన్వీనర్ దాచురి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి క్షేత్ర విల్లా ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని, విద్య ద్వారా విద్యార్థులు సంపూర్ణ వికాసం కలగాలని, సామాజిక మానసిక శారీరక అభివృద్ధి జరగాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అంతరాలు లేని సమాజానికి అవసరమైన విద్య అందించబడుతుందని, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్య అందిస్తూ, ప్రజాస్వామ్య హిత వాతావరణం కల్పించబడుతుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.జంగయ్య, చావా రవిలు, ఉపాధ్యక్షులు రాములు, సీహెచ్ దుర్గ భవాని, వాయిస్ ఆఫన తెలంగాణ టీచర్ ప్రతిక సంపాదకులు పి.మాణిక్ రెడ్డి, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు ఏ.వెంకట్, నాగమణి, రాజశేఖర్ రెడ్డి, ఈ.గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు ఇచ్చిన మెజార్టీ నాకు ఇచ్చి ఆశీర్వదించండి

**రాజాపేట ప్రభాతవార్త:**

గత ఎన్నికలలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను ఏ విదంగానైతే మెజారిటీతో గెలిపించిరో అదే స్ఫూర్తితో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కూడా తనకు మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి రాజాపేట మండల కేంద్రంలో ప్రజల నిర్దేశించి ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారిందని, కారు కార్ఖానాకు సారు దవాఖా నాకు వెళ్ళాడని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత దుష్ట చతుష్టయాలు జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే పంచ పాండవుల మాదిరిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తాను, బీర్ల ఐలయ్య అందం సంజీవరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆలేరుకు రూ.100కోట్లు నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గంధముల రిజర్వాయర్ ఒకటి ఎంసీ మంజూరి అయిందని సర్వే కూడా పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. అందం సంజీవరెడ్డి జిల్లా బాధ్యతలతో అన్ని విజయాలే వరిస్తూ వచ్చాయని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కమల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తన నమ్మకానికి తోడుగా కేంద్ర నిధులు ఆలేరుకు అధికంగా వచ్చేందుకు ఎంపీగా చేతి గుర్తుకు ఓటేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో రాజాపేట మండలంకు ఎంతో చరిత్ర ఉందని బీర్ల అన్నారు. మేడే సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులకు అన్ని శుభాలే కలుగుతాయని చెప్పారు. రాజన్న వెంకన్న దయతో నియోజకవర్గానికి ఇప్పటివరకు 120 కోట్ల నిధులు మంజూరి చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు బీర్ల వివరించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం పట్ల మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు. . జై కాంగ్రాస్, చేతి గుర్తుకే మన ఓటు అంటూ నినాదాలు చేశారు. మసిరెడ్డి సురేందర్ రెడ్డి, మేడిశెట్టి సురేష్, పట్టణ అధ్యక్షులు ఐదేని నరేష్, బొంతూ సుధాకర్, బొద్దుల నగేష్, జిల్లా బిక్షపతి గౌడ్, పండరి, బూతూ్కరి నరసింహారెడ్డి, పాండువల రమేష్ గౌడ్, రాంజీ నాయక్, కాలే సుమలత, నమిల కేదారి తదితరులు పాల్గొన్నారు.






మోతే, పెన్‌పహాడ్, సూర్యాపేట,ఆత్మకూర్,

# ఎరటి సాగును ప్రోత్సహించాలి

**త్రిపురారం,2మే,ప్రభాతవార్త:**



మానవుడి ఆరోగ్యవంతమైన జీవనశైలి కొరకు సేంద్రీయ పద్ధతిలో పండించే పెరటి సాగును ప్రోత్సహించాలని జాతీయ సేవా పథకం కాం ర్యక్రమ అధికారి డాక్టర్ సుమాలిని అన్నారు. మండలంలోని సత్యన ారాయి ణపురం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్య కమంలో భాగంగా గురువారం పోషకాహార భద్రతకై పెరటి సాగు ఆవశ్యకత, వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని ఆచరించి ఆహారంలో పీచు,పిండి,మాంసకృత్తులు సమృద్ధిగా లభించే ఆకు కూరలు ,కూరగాలతోపాటు పాలు,పండ్లు, గుడ్లు ఉండేలా చూడాలన్నారు.అంతకుముందు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పెరటిసాగుపై మహిళలకు విత్తనాలు వెదజల్లే పద్ధతితో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనా, రంజిత, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, రైతులు, మహిళలు ,పాల్గొన్నారు.

# ముత్తినేని పిచ్చమ్మ మృతి పట్ల సంతాపం

**పెన్‌పహాడ్,2మే,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని నాగేశ్వర్‌రావు సతీమణి ముత్తినేని పిచ్చమ్మ గురువారం అకాల మరణం చెందడంతో మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు ఆమె మృతిపట్ల సంతాపం తెలిపారు.పిచ్చమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపాం ు.సంతాపం తెలిపినవారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, నకిరేకంటి వెంకన్న, పిన్నని సైద ియ ్య,తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి అదికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అన్ని గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయపరిచి నీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తుందని, అధికారులు ఆయా గ్రామాల్లో ప్రతిరోజు సందర్శించి గ్రామ సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీటీసీలు బొరెడ్డి వనజ హనుంత రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్ కుమార్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, ప్రతిభా రాజేష్, బోళ్ల కనకలక్ష్మి,




కోఆప్షన్ రహమత్ షరీఫ్, ఏవో దుర్గేశ్వరి, డాక్టర్ విరూచి, మిషన్ భగీరథ మెహర్ సాయి, పశువైద్యాధికారి డాక్టర్ జనార్ధన్, పిఆర్ఏఈ తులసి కృష్ణ, ఏపీవో నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడి నియామక పత్రం అందజేసిన ప్రభుత్వ విఫ్

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష, కమిటీని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుమ్మల సాగర్ రెడ్డి అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా నల్లమాస రమేష్, ఉపాధ్యక్షులుగా గ్యార సురేష్, సెక్రటరీగా గజ్జెల శేఖర్, కోశాధికారిగా శ్రీరాంమోజు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు మల్లేషన, సలహాదారులుగా గ్యార సంపత్, ముద్దేపాక నర్సయ్య, సీహెచ్.శ్రీను, దంతూరి వెంకటేష్, ఆలేటి వెంకటేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆలేరు ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉప అధ్యక్షులు నల్లమాసా కృష్ణ, మండల యువజన అధ్యక్షులు ఊటుకూరి సురేష్, బీమాగాణి ప్రభు, గంగాధరి ఉపేందర్, బొడ్డు మల్లేష్, బయ్యా



జ్ఞానేందర్, రామ మల్లేష్, ఎండీ.జావీద్, ఎండి.మాక్బోల్, పిలుట్ల శేషాద్రి, బీమాగాని సాయిరాం, ముందేపాక రమేష్, ముందేపాక వరప్రసాద్, బీమాగాణి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కే మద్దతు

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు పార్లమెంట్ ఎన్నికల్లో చామట కిరణ్ కుమార్ రెడ్డికె మద్దతు తెలుపుతామని ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రం ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్య సంఘాలను విస్మరించాయని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని కొనియాడారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం



అధ్యక్షుడు అయిత వెంకటేష్, సముద్రాల సత్యం, గంప కృష్ణ, బజ్జూరి రవి, కస్తూరి వెంకటేష్, సముద్రాల రవి, సాయిబాబా, పొద్దుటూరు రమేష్, సముద్రాల వెంకట్, సముద్రాల శ్రీనివాస్, ఏరియా కౌన్సిలర్ శమంత రెడ్డి, ఆకవరం మోహన్‌రావు, సందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

సమాజ సేవలో కాటేపల్లి కృష్ణారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం బొమ్మలరామారం మండలం మైసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మారెడ్డి గూడెంలో ఆయన దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి కుమారుడు కాటేపల్లి శ్యాంసుందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెండెం రవి, వంగ మల్లారెడ్డి, కాటేపల్లి దేవేందర్ రెడ్డి, కాటేపల్లి పద్మజ, సాధుల నరేందర్, రాంపల్లి భాస్కర్ గౌడ్, ఫకీర్ గోపాల్ రెడ్డి, ఆర్గా కొండల్ రెడ్డి, దుడక రామకృష్ణ, సిద్ధంకి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**




బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు బీజేపీ నాయకులు పల్లెర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం, ఉపాధి హామీ కూలీలను కలిసి భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య మాట్లాడుతూ.. దేశ ప్రజలందరూ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీని చూడాలనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తడిసిన మల్లారెడ్డి, బూత్ అధ్యక్షులు ఎద్దుల మల్లారెడ్డి, పొడురు వెంకటేష్, బోడి బద్రి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సొలిపురం నరసింహ రెడ్డి, మహిళ మోర్చా జిల్లా నాయకురాలు గుర్రం చైతన్య, యువ మోర్చా నాయకులు పిక్క పరశురామ్, లోడి మానికంత్, లోడి శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌నే గెలిపించండి

**ఆలేరు ప్రభాతవార్త:**



రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణన కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించినప్పుడే సాధ్యమవుతుందని 6వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట 205 బూతులో కరపత్రాలతో గడప గడపకు ఓటు అభ్యసిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తుందని, అని వర్గాలకు సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, హస్తం గుర్తుకై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో బహదూర పేట మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్ధులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, సిద్దిరాజు, కుళ్ళ జహంగీర్, అంగడి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు పర్శి నరేష్, కమ్మంపల్లి శివకుమార్, గజరాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మనిషి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపిద్దాం

**ఆలేరు ప్రభాతవార్త:**



సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు మచ్చలేని మనిషిన్ని పార్లమెంటుకు పంపిద్దామని ఎంఎ ఇక్బాల్ మోరిగాడి రమేష్ కోరారు. గురువారం సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌కి ఓట్లు వేసి గెలిపించాలని ఆలేరు పట్టణంలోని చింతల్ బస్తి శివాలయం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, సీఐటియు నాయకులు మోరిగాడి రమేష్‌లు మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం పనిచేస్తూ కార్మిక, కర్షక పేదల కోసం ఎన్నో పోరాటాలను ముందుండి నడిపిన మచ్చలేని మనిషి ఎండి.జహంగీర్‌ని ఈసారి తప్పక ఓటు వేసి పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకోవాలని, ఎంతో ప్రాముఖ్యత కలిగిన భువనగిరి ప్రాంతానికి ఇలాంటి వ్యక్తిని పార్లమెంటుకు ఎన్నుకోవడం ఈ ప్రాంతం నుండి చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన మహామహులు రావి నారాయణ రెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ఏసి రెడ్డి, నరసింహారెడ్డి లాంటి అమరులకు నివాళులు అర్పించినట్టు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, బోడ హనుమంతు, భోనగిరి గణేష్, కూరెళ్ళ రవి, మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుధనుంజయనాయుడు**



నేరేడుచర్లటౌన్ మే 2 ప్రభాతవార్త

ఈ నెల 3వ తేదీన హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగే హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల సిపిఐకౌన్సిల్ సభ్యుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.స. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ పార్టీ తన సంపూర్ణ మద్దతునిచ్చేందుకు. కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీనాయకత్వంలో అనుసరిస్తున్న తిరోగమన విధానాలను క్షేత్రస్థాయిలో సిపిఐ నాయకత్వానికి తెలియజేసి వారి ద్వారా గడప గడపకు రఘువీర్‌రెడ్డి విజయానికి దోహదపడేలా కార్యకర్తలను సమాయత్తం చేయనున్నామని అన్నారు. భారతదేశ సార్వభౌమాధికారం పరిరక్షించబడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని,అందరికీ విద్య, వైద్యం అందాలంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించబడాలంటే, దేశంలోని 47లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని తెలిపారు.

# పదిలోఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

నేరేడుచర్లటౌన్ మే 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల, పాఠశాల స్థాయిల్లో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ సభ్యులు గురువారం దాతల సహకారంతో నగదు ప్రోత్సహకాలు అందించి ఘనంగా సన్మానించారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ..9.7 జిపిఏ ఉదయశ్రీ (పెంచికల్‌దిన్న), స్వప్న(దిర్శించర్ల), 9.2 కావ్య (దిర్శించర్ల), జస్వంత్ (పెంచికల్‌దిన్న), హారిక హిందూ సోమవరం, 9.0 అనిత (నేరేడుచర్ల), వర్ష (దాచారం), 8.7 ఎస్‌కె.సైదాబీ (నేరేడుచర్ల), భరత్ (మేడారం), 8.3శివకుమార్ వైష్ణవి (చింతకుంట్ల), త్రివేణి (మేడారం), మహేశ్వరి (దాచారం), ఆనంద్ (చింతకుంట్ల)లను ఘనంగా సన్మానించారు. ఈ సన్మానానికి విరాళాలను మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ.3 వేలు, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు రూ.3 వేలు, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు రూ.3 వేలు, గుండా సత్యనారాయణ శాలువాలు, బండావత్ సైదులునాయక్, కుక్కడపు సైదులు, తోట శ్రీనివాస్ రూ.2 వేల చొప్పున, రాచకొండ అంజయ్య, ఎడవెల్లి కృష్ణయ్య, జానయ్య రూ. 1 వేయి చొప్పున మిగతా క్లబ్ ద్వారా సమీకరించి మొత్తం రూ.30 వేలతో విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లాప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, కర్రి సూర్యనారాయణరెడ్డి, గుండా సత్యనారాయణ, కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు ఎం.సైదులు, ఎస్‌కె.యూసుఫ్, చిత్రం విశ్వనాథ్, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, రషీద్‌ఖాన్, వి..శ్రీనివాసరావు, బాలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 2 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రీడాకారులకు టీ షర్టులు అందజేసిన గౌడ లక్ష్మణ్ ఫౌండేషన్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రీడాకారులకు టీ షర్ట్ల పంపిణీ కార్యక్రమం గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ పద్మావతీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, మెడిశెట్టి సురేష్, చెరుకు కరుణాకర్, దోమల ఆంజనేయులు, గౌటె భాస్కర్, గౌటె అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేసి గౌటె లక్ష్మణ్ పద్మావతిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.



# పదవ తరగతిలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థినిలకు సన్మానం

మఠంపల్లి మే 2 ప్రభాతవార్త

మండలంలోని నాగార్జున సిమెంట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ 10వ తరగతి ఫలితాలలో 10/10 సాధించిన విద్యార్థినిలను గురువారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, పరిశ్రమ అధికారులు సన్మానించారు. పాఠశాల విద్యార్థినిలు శ్రీహితసాయి, సుష్మలను పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్, జీఎంహెచ్ఆర్ సతీష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ, పరిశ్రమ ప్రతినిధులు విద్యార్థినిలను అభినందించారు.




## హుజూర్ నగర్ వార్త

# నేడు మంత్రి ఉత్తమ్ మేళ్లచెరువులో ఎన్నికల ప్రచారం

**కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలి**

మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 3వ తేదిశుక్ర వారం సాయంత్రం రాష్ట్ర భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్, నల్లగొండ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్య క్రమంలో, ప్రచార సభలలో పాల్గొంటారని, మండలంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేళ్లచెరువు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుతున్న కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను, వివిధ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కుందూరు రఘువీర్‌రెడ్డికి భారీ మెజార్టీ వస్తుందన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, పోశం వెంకటరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కందుల సురేష్‌చౌదరి, పెండ్లి లచ్చయ్య, కమతం శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాధుని పల్లకీ సేవలు, హారతులు, పంచామృత అభిషేకములు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 2 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో నేడు జరిగే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో సాయంత్రం 6గం .నుండి 8.గం.వరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డితో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు., దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి మే 2 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖవారి సహకారంతో ఈనెల 3నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడంజరుగుతుందని, 14 సంవత్సరాలలోపు బాల, బాలికలు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిహెచ్‌ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు మన్నెం సీతా రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 6 గం. నుండి 8గం.వరకు, సాయంత్రం 6 గం.నుండి 7 గం.వరకు నిర్వహించడం జరుగుతుంది. మఠంపల్లి మండల వ్యాయామ ఉపాధ్యాయులందరి సహకారంతో, మరియు వాలీబాల్ క్రీడాకారుల సహకారంతో ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

**వేములపల్లి ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యాన్ని ఖునిచేసి నియంతృత్వ పాలన సాగిస్తున్న బీజేపీ అవినీతిమయంలో కూరుకుపోయిన బీఆర్ఎస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ సీఎల్పీ నేత కందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కందూరు రఘువీర్ రడెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మంతం మాటున కులాల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగిస్తుందని, నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కేవలం 30 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించి భారత యువతను మోసం చేసిందన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి మరికొంత పెంచే యోచనలో ఉంటే బీజేపీ మాత్రం ముస్లింల రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎన్నికల హామీ మేరకు ఐదు న్యాయపత్రాల ద్వారా 25 హామీలను నెరవేర్చడంతో పాటు ప్రతి మహిళ ఖాతాలో రూ.లక్ష జమ చేస్తుందన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయంలో కూరుకుపోయిందని, కోట్లానుకోట్లు అప్పులో తెలంగాణను నిట్ట నిలువునా ముంచిందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అనేక బహులార్ధక ప్రాజెక్టు ఆయన శ్రీశైలం నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులను కట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే హరిత విప్లవంతో ఆహార ధాన్యాలు గణనీయంగా ఉత్పత్తి సాధించి విలువలు



చేసుకుంటే బీజేపీ పాలనలో సివిల్ సప్లై ద్వారా పంపిణీ చేస్తూ తామే అభివృద్ధిలో ముందున్నామని చెప్పుకుంటుందన్నారు. సిబిఐ ఈడీ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందన్నారు.

–తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలి

9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్లగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కందూరు రఘువీరా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, యాదవ్, ముండ్లగిరి కాంతయ్య, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలికాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి కోమటిరెడ్డి, అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేగట్టే సైదులు బీఆర్ఎస్ పార్టీని వీడి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యువనేత గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## గంధసిరి సత్తమ్మకు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్

**శాలిగౌరారం ప్రభాతవార్త:**



శాలిగౌరారం మండలం తిరుమల రాయిని గూడెం గ్రామానికి చెందిన గంధసిరి సత్తమ్మ బుధవారం సాయంత్రం మృతి చెందడంతో వారికి నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొంఒడ శ్రీనివాస్, నకిరేకల్ స్వర్ణకార సంఘం సభ్యులు చింతోజు నవీన్, ఉరిమెళ్ళ శ్రీనివాస్, కన్నెంటి నరేందర్, నిమ్మల సైదులు, నిమ్మల శ్రీనివాస్, భూపతి, రఘుపతి, శ్రవణ్, చంద్రయ్య, గుండగోని రమేష్ తదితరులు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులు గంధసిరి రామకృష్ణ, సైదులు, నాగరాజుని ఓదార్చడం జరిగింది.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూరు మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్ ప్రతి గ్రామంలో ఎక్కువమంది ఉపాధి మామీ పనికి వచ్చే విధంగా, సగటు వేతనం రూ.300 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల నాలుగవ శనివారం పని వారితో రోజ్ గార్ దివస్ సమావేశం, వేసవి దృష్టిలో పని ప్రదేశాములో మౌలిక వసతులు ఏర్పాటు మొదలగు అంశములపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎపిడి శ్యామల, అడ్డగూడూరు, గుండాల, మోత్కూర్ మండలల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎపీఓలు, ఇంజనీరింగ్ కన్సెల్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ట్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ బూతులలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ సోమ నరసయ్య, కొనతం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, జక్క మోహన్ రెడ్డి, ముత్తినేని తిరుమలేష్, టంగుటూరి వెంకన్న, మరాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



భువనగిరి ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ అంజయ్య, పీఏసీఎస్ వెంకటేశ్వర్లు, మహేంద్రనాథ్, ఆంటోని, జనార్ధన్ రెడ్డి, దేవగిరి, విష్ణువర్ధన్ రావు, వెంకన్న, పరమేష్, అరవింద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యామా మల్లేష్ కారు గుర్తుకు ఓటే వేసి గెలిపించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూరు మండలంలోని సదర్శాపురం పాటిమట్ల గ్రామంలో ఇంటింట ప్రచారంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని, భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని బలపరిచిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యరకమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గిరి గాని శీను, మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సొమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతో సుస్థిర పాలన

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

దేశంలో సుస్థిర పాలన కొనసాగాలంటే బీజేపీకి ఓటు వేయాలని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శాలిగౌరారం మండలం రామగిరి గ్రామానికి చెందిన బండారు లక్ష్మయ్యతో పాటు మరి కొంతమంది బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని, మూడోసారి మళ్లీ ఆయనే ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవరగన ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, మండల బీజేపీ అధ్యక్షులు జమ్ము రమేష్, నాయకులు చాడ శ్యాంసుందర్ రెడ్డి, తోట వినోద్ కుమార్, చిప్పలపెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మన్నెక్రిశాంక్ అరెస్ట్ అక్రమం

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులతో బెదిరించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరం కాదని, ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ అక్రమ కేసు నమోదు చేశారని బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేసిన మన్నెక్రిశాంక్‌ను విడుదల చేయాలని డివ ాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులను అడ్డుకొని తగిన బుద్ధి చెప్తామని అ న్నారు.





## న్యాయవిద్యను ఏర్పాటు చేయాలని వినతిపత్రం

నార్కట్‌పల్లి, మే 2, ప్రభాతవార్త



మహాత్మాగాంధి యునివర్సిటీలో న్యాయవిద్య ఏర్పాటు చేయాలని విసి గోపాల్‌రెడ్డికి విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ , శ్రీమన్ సందీప్ సంజయ్ తదితర విద్యార్థులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.సుమారు 100 మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేసి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుండి యునివర్సిటీలో న్యాయవిద్య కోర్సును అందుబాటులోకి తేవాలని అభ్యర్థించారు.అందుకు విసి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## ముమ్మరంగా బీజేపీ ఇంటింటి ప్రచారం

నిడమనూరు, మే 2, ప్రభాతవార్త:



నల్లగొండ బీజేపీ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నిడమనూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బూత్ కో ఆర్డినేటర్స్ ఉన్నం ఉపాకిరణ్, వినీల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు రామలింగం, మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కొండల్, మహేష్, నర్సింగ్ సైదులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎద్దు మృతి

శాలిగౌరారం ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామంలో గురువారం జరిగింది. ఇందుకు సబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వంగమర్తి గ్రామానికి చెందిన బెల్లి వీరమల్లు కుమారుడు బెల్లి అంజయ్య ఎద్దు గ్రామ శివారులోని ఒక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేస్తుండగా ప్రమాదవశాత్తు ఎర్త్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.80వేల వరకు ఉంటుందని బాధిత రైతు అంజయ్య తెలిపారు. విద్యుత్తు అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని రైతు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు నర్సయ్య

**రాజాపేట ప్రభాతవార్త:** ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డిల సమక్షంలో సోమవారం గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, కురుమ గొల్ల కాపర సంఘం గ్రామ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఈ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు సానుకూలంగా ఉన్నదని, ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ మారినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగ యాదగిరి, పుప్పాల సిద్దులు, జంగ యాదగిరి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుద్రోవ పడుతున్న యువత

### మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు

### మాదక ద్రవ్యాల విక్రేతలను పట్టుకున్న పోలీసులు

### భారీ మొత్తంలో గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం

**నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు పోలీసులు అనునిత్యం మాదద్రవ్యాల నిర్మూలన కొరకు పాటుపడుతున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు మండలంలో జరుగుతున్న మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్న వారిని మాటు వేసి పట్టుకున్నారు నార్కట్‌పల్లి పోలీసులు.డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమ్మనబోలు, అక్కెనపల్లి మరియు ఇతర ప్రాంతాలకు చెందిన మరి కొందరు వ్యక్తులు మాదకద్రవ్యాలతో ఉన్నారన్న విషయం తెలుసుకుని స్థానిక ఎస్సై అంతిరెడ్డి తన సిబ్బందితో కలిసి ఉదయం అక్కెనపల్లి శివారులో అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులను పట్టుకుని విచారించగా వారు సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించడానికి గంజాయి అమ్ముతున్నట్లు తెలిపినట్లు సమాచారం.ఒక పథకం ప్రకారం అందరూ కొంత డబ్బును జమ చేసుకుని 20 రోజుల క్రితం గంజాయిని కొని దాదాపు 20 మంది గంజాయి తాగే వారికి విక్రయించి తాము సేవించి డబ్బులు సంపాదించినట్లు తెలిపారు.కాగా మిగిలిన గంజాయిని వాటాలు వేసుకోడానికి అక్కడికి చేరినట్లు తెలిపారు.దీంతో పోలీసులు ఆ ఐదుగురిని పట్టుబడి చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.అరెస్టయిన వారిలో 1)తెడ్ల సాయికుమార్ తండ్రి సైదులు (27), కక్కిరేణి,రామన్నపేట భువనగిరి, 2) తాటిపాముల పవన్ తండ్రి లక్ష్మయ్య (26) అక్కెనపల్లి, నార్కట్‌పల్లి, 3) బోడ వినోద్ కుమార్ తండ్రి మల్లేష్ (25) అమ్మనబోలు,నార్కట్‌పల్లి, 4) షేక్ జావిద్ తండ్రి షేక్ ఇస్మాయిల్ (26) అక్కెనపల్లి, నార్కట్‌పల్లి, 5) చింతకుంట్ల గణేష్ తండ్రి శంకరయ్య (27) అక్కెనపల్లి, నార్కట్‌పల్లి కాగా పరో ఇరువురు కిరణ్,ఆశిష్ ఇఛ్ఛాపురం శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు పరారీలో ఉన్నారని సమాచారం.వీరి వద్ద నుండి 5 గంజాయి ప్యాకెట్లు (1.250 కిలోలు) సుమారు 31,250 రూపాయల విలువగలది, 5 సెల్ ఫోన్లు, హుక్కా పాట్‌లను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.వీరిపై 8సి,20బి,మరియు బి 29 ఎన్‌డిపిఎస్ యాక్ట్ 1985ల క్రింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.కాగా నిందితులలో ఎ1గా ఉన్నటువంటి తెడ్ల సాయికుమార్‌పై నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లి శివారులో జరిగిన గ్యాంగ్ రేప్ కేసు, చైతన్యపురి పిఎస్ పరిధిలో ఒక కేసు, మోత్కూరు పిఎస్ పరిధిలో కూడా ఒక కేసులో నిందుతునిగా గుర్తించారు.వీరిని అదుపులోకి తీసుకుని కేసు సంబంధించి మరిన్ని వివరాలను తెలుసుకుని మాదకద్రవ్యాల నిర్మూలనకు వ్యతిరేకంగా పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నార్కట్‌పల్లి సిఐ కె.నాగరాజు, ఎస్సైలు అంతిరెడ్డి, సురేష్ లు తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో తమ వంతు కృషి చేసిన సిఐ, ఎస్సైలు మరియు సిబ్బంది, రాము, మధు, గిరిబాబు, తిరుమల్, శివశంకర్, శ్రీనివాస్, రమేష్‌లను జిల్లా ఎస్పీ అభినందిచారు.



# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### : మాజీ మంత్రి, జగదీశ్వర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మే 2:** ఎన్నికల హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి విమర్శించారు. గురువారం హాలియాలో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రధాన సెంటర్‌లో మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల కరెంటు, తాగు, సాగు నీరు, రైతుల రుణమాఫీ, 500 బోనస్ తదితర హామీలను అమలుపరచడంలో విఫలమైందని ఉమ్మడి జిల్లా అభివృద్ధిపైన, నల్లగొండ, సూర్యాపేట, నాగార్జునసాగర్ నియోజకవర్గం దేనిపైనైనా అభివృద్ధిపై జానారెడ్డితో చర్చించేందుకు నేను సిద్ధం, అందుకు జానారెడ్డి సిద్ధమేనా, 17 ఏళ్లలో జానారెడ్డి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకువచ్చారు. ఏం తెచ్చారో చెప్పమనండి, 10 సంవత్సరాలు మంత్రిగా నేను ఏం తెచ్చానో చెప్పేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హాలియా, నందికొండ మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలందరికి సాగు, తాగునీరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెల్లికల్లు లిఫ్ట్ తీసుకువచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. అంతకు ముందు లక్ష్మీ నర్సింహా గార్డెన్స్ నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్; ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, కంచర్ల భూపాల్రెడ్డి, యడవల్లి విజయేందర్ రెడ్డి, కడారి అంజయ్యయాదవ్, బాబురావునాయక్, సూర్య బాష్యానాయక్, నల్లగొండ సుధాకర్, చెన్ను సుందర్‌రెడ్డి, అనుముల పురుషోత్తం, పెద్దిరాజు, బొల్లం రవి, పోలే డేవిడ్, జానయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, నాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## రాజాపేట మండలంలో కొనసాగుతున్న బీజేపీ ప్రచారం

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలో గురువారం బీజేపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. రఘునాథపురం గ్రామంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసమే 117, 118 బూతులలో గడప గడప తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి రాజు, బురుగు శేఖర్ రెడ్డి, గుజ్జ రామచంద్ర, గోరింకల పాండు, మార్గ నరేందర్, బూరల శ్రీనివాస్, భోగపాండు, చందు, కటకం నగేషన, భీమనపల్లి రమేష్, గొట్టిపాముల శ్రీనివాస్, శెట్టి అశోక్, మంగళపల్లి వెంకటేష్, వీరందరూ ప్రచారంలో పాల్గొన్నారు. రాజాపేట మండల కేంద్రంలో వీరందరూ ప్రచారంలో పాల్గొన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గెలుపులో భాగంగా ఉపాధి కూలీల వద్ద ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట యూత్ అధ్యక్షులు, యువ మోర్చా అధ్యక్షులు, ఓబీసీ అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ సభ్యులు విజేందర్‌రావు మృతికి సంతాపం

నిడమనూరు, మే 2, ప్రభాతవార్త:



న్యాయవాది విజేందర్‌రావు మృతికి బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం సంతాపం తెలిపారు. న్యాయవాది ఇనపూడి విజేందర్‌రావు అకాలంగా మృతి చెందడంతో బార్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నిడమనూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఉన్నం చిన్న వీరయ్య, సీనియర్ న్యాయవాదులు ఉన్నం సత్యనారాయణ, నిడమనూరు బార్ అసోసియేషన్ ట్రెజరర్ షేక్ అబ్దుల్ హాలీం, సీనియర్ న్యాయవాదులు బొల్లం శ్రీనివాస్, పి. శ్రీనివాస్, రాకాసి మేగారెడ్డి, నల్లగట్ల మట్టయ్య, అడ్వకేట్ క్లర్కు మన్మదరెడ్డి, అలీం తదితరులు ఉన్నారు.

# ప్రధాన పార్టీల మధ్య ముమ్మర పోరు

**అభ్యర్థుల గెలుపు కోసం పక్కా వ్యూహాలు**

**సమీపిస్తున్న పోలింగ్ సమయం**

**ప్రచారాన్ని పెంచిన నేతలు**












**భువనగిరి, ప్రభాతవార్త :** పోలింగ్ సమయంలో దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల అగ్రనేతలు పక్కా వ్యూహాలతో ముందుకు పోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలకు నయా జోష్‌ను నింపడంతో పాటు దిశానిర్ధేశం చేశారు. కాగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం సైతం మాజీ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సైతం భువనగిరిలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్రాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగుడతూ అభ్యర్థి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, తన నామినేషన్ కార్యక్రమం, నియోజకవర్గ కేంద్రాలలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ఆ పార్టీ అగ్రనేతలను ఆహ్వానించి దేశంలోని ప్రధానమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్య పెడుతుందని, ఈ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని దిశానిర్ధేశం చేయించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, జనగామ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్నర్ మీటింగ్‌ను నిర్వహించడంతో పాటు ప్రతి మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ తన ప్రచారాన్ని వేగం పెంచారు. తనదైన శైలిలో అభ్యర్థి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుని వెళ్తున్నారు. సీపీయం అభ్యర్థి ఎం.డీ.జహంగీర్ సైతం నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని, విమర్శనా అస్త్రాలు కురిపిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మరో 10 రోజుల్లో పోలింగ్ ఉండడంతో పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి మండే ఎండలను సైతం లెక్కచేకుండా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌గతంలో ఎంపీగా కొనసాగిన సమయంలో భువనగిరి నియోజకవర్గ పరిధిలో చేసిన అభివృద్ధి పనులను తనకున్న పరిచయాలను, సామాజిక పరిస్థితులను, మోడీ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను కాషాయ దళం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

# మతతత్వ బీజేపీకి మంగళం పాడండి



**ఇండియా కూటమికి పట్టం కట్టండి**

**దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు ఇవి ..**

**నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ దేశ చరిత్రలో నిలిచిపోవాలి**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**నడిగూడెం,మే02,ప్రభాతవార్త :** దేశంలో బీజేపీ మతతత్వాన్ని ప్రేరేపిస్తుంది. దేశ సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా మతతత్వ బీజేపీకు జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో మంగళం పాడి ఇండియా కూటమికి పట్టం కట్టాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన నడిగూడెంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రోడ్ షోలో ఆయన మాట్లాడారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని ప్రజలంతా కూడా గత దశాబ్ధకాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన పనులను అంచనా వేసుకుని సానుకూలంగా ఆలోచించి ఇండియా కూటమికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి రాహూల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి దేశ చరిత్రలోనే మెజార్టీ నిలిచిపోయేలా కృషి చేయాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపిందన్నారు. నేటికి సదరు భారాన్ని ప్రజలు భరించలేకపోతున్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ మనుగడ కష్టమని అన్నారు. రాష్ట్రంలో ఒక్క స్థానంలో కూడా బీఆర్ఎస్ గెలవదని అన్నారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందని అన్నారు. కేసీఆర్ అహంకార అవినీతి అక్రమాలతో పరిపాలన కొనసాగించినందున ప్రజలు తట్టుకోలేక కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అధికారం ఇచ్చారని అన్నారు. బూత్ స్థాయి నుంచి బాధ్యులు ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. నడిగూడెం మండలంలో 10వేల మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థికు వచ్చేలా చూడాలన్నారు. ఎన్నికల అనంతరం రేషన్‌కార్డులను అందజేస్తామని, అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500ల ఇండ్లు కేటాయించినట్లు నడిగూడెం మండలానికి అదనంగా ఇండ్లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో ఎత్తిపోతల పథకాలన్నింటికి మహర్ధశ కల్పించి నిర్ధేంచిన ఎకరాలకు నీరు అందేలా చూస్తానని అన్నారు. నడిగూడెంలో చౌదరి చెరువు అలుగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఇప్పటి వరకు రూ.425 కోట్లతో కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మండలంలోని 29 పోలింగ్ బూత్‌లలో నూరు శాతం పోలింగ్ జరిగేలా ప్రతి కార్యకర్త బూత్ బాధ్యులు కృషి చేయాలన్నారు. మండలంలో బీటీ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నిరంతరం కొనసాగించి ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేసే లక్ష్యంగా ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మాట్లాడుతూ .. ఎన్నికల్లో మహిళలు ఆదిపత్యాన్ని చాటాలని అన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నందున కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించేందుకు తోడ్పాడాలని అన్నారు. మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ .. తాను పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మండలాలను 1987లో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నడిగూడెం మండలంలో ఎత్తిపోతల పథకాలను శంకుస్థాపన ప్రారంభోత్సవాలు, తన హయాంలో జరిగాయని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 18 సీజన్‌లకు నిరంతరంగా సాగునీరు అందించామని చెప్పడం అవాస్తవమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా క్రాఫ్ హాలిడే ప్రకటించారని అన్నారు. తాము వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించినప్పుడు మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ .. తనను గెలిపిస్తే అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్, వారు చేస్తున్న అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతానని అన్నారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, మల్లేష్‌యాదవ్, రమేష్, ప్రసాద్, ఏపూరి సుధీర్, పాండు రంగారావు, నాగిరెడ్డి, వీధుల కృష్ణయ్య, బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, గుండు శ్రీనివాస్, నళిని, భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీపీయం నాయకులు బుర్రి శ్రీరాములు, బెల్లం కొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ సంబంధించిన ప్రతి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జండగే సెక్టార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారుల రెండవ విడుత అవగాహన కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు నిర్వహించచే విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ ఓడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముందు రోజు ఉదయం 7 గంటలకే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ చేరుకోవాలని, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ మెటీరియల్ పొందాలని తెలిపారు. పోలింగ్ రోజున పిసైడింగ్ అధికారి నండుడి పోలింగ్ వివరాలను సెక్టార్ ఆఫీసరే అప్లోడ్ చేయాలని, పోలింగ్ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.గంగాధర్, భువనగిరి అస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ అమరేందర్ పాల్గొనగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కే.నర్సి రెడ్డి, హరినాథ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

